జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 66 విశాఖపట్నం శనివారం 28 అక్టోబరు 2023 8 పేజీలు వెల : 5.00

# కాంగ్రెస్ 'అవుట్‌డేటెడ్ ఫోన్'

### ఐఎంసి 7వ ఎడిషన్‌ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మోడీ



న్యూఢిల్లీ : ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2023 (ఐఎంసి) 7వ ఎడిషన్‌ను ప్రధాని మోడీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 2014 కేవలం తేదీ మాత్రమే కాదని, అదో మార్పు అని అన్నారు. ఆ మార్పు కోసం ప్రజలు 'అవుట్‌డేటెడ్ ఫోన్' లాంటి కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎని విడిచిపెట్టి, దేశ గతిని మార్చే ప్రభుత్వాన్ని ఎంచుకున్నారని అన్నారు. కాలం చెల్లిన ఫోన్లలో ఆగిపోయిన స్క్రీన్లను ఎన్నిసార్లు స్వైప్ చేసినా, ఎన్ని బటన్లు నొక్కినా ఫలితం ఉండదని అన్నారు. రీస్టార్ట్ చేసినా, బ్యాటరీకి ఛార్జింగ్ పెట్టినా, చివరకు బ్యాటరీ మార్చినా ఆ ఫోన్లు పనిచేయవని, గత ప్రభుత్వం ఆ స్థితిలోనే ఉండేదని అన్నారు. మొబైల్ ఫోన్‌లను దిగుమతి చేసుకోవడం నుండి ఎగుమతిదారుగా భారత్ అభివృద్ధి చెందిందని అన్నారు. ఆపిల్ నుండి గూగుల్ వరకు, అతిపెద్ద టెక్ కంపెనీలు దేశంలో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వచ్చాయని పేర్కొంటూ ఈ సందర్భంగా కొన్ని గణాంకాలను విడుదల చేశారు. వేగవంతమైన 5జి నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిందని, ఇప్పుడు 6జి దిశగా భారత్ అడుగులు వేస్తోందని అన్నారు. ఇప్పుడు ప్రపంచం 'మేడ్ ఇన్ ఇండియా' ఫోన్‌లను వినియోగిస్తోందని అన్నారు. 5జి అందుబాటులోకి వచ్చిన ఏడాదిలోపే దేశవ్యాప్తంగా నాలుగు లక్షల 5జి బేస్ స్టేషన్లను ఏర్పాటు చేశామని అన్నారు. బ్రాడ్‌బ్యాండ్ వేగంలో భారత్ గతంలో 118 ర్యాంక్‌లో ఉండగా.. ఇప్పుడు 43వ ర్యాంక్‌కు చేరిందని అన్నారు. భారత్ టెలికాం టెక్నాలజీ డెవలపర్‌గా, ఎగుమతిదారుగా అభివృద్ధి చెందుతోందని కమ్యూనికేషన్స్ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

### నగరాలు, పట్టణాల్లో ..

# రోడ్లపై దృష్టిపెట్టాలి: జగన్



అమరావతి: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష చేపట్టారు.. ఈ సమావేశంలో మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ కేఎస్ జవహర్ రెడ్డి, స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పి. కోటేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అర్బన్ రీ సర్వే ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ బి సుబ్బారావు, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్ జె విద్యుల్లత, ఏపీజీబీసీఎల్ ఎండీ బి రాజశేఖరరెడ్డి, మెప్మా ఎండీ విజయలక్ష్మి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, కడప, తిరుపతి, గుంటూరు సహా వివిధ కార్పొరేషన్లలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టనున్న ప్రాజెక్టులపై సీఎం జగన్ సమగ్రంగా సమీక్షించారు..

సీఎం ఆదేశాలు ఇవే..


వర్షాకాలం ముగిసి పనుల సీజన్ మళ్లీ మొదలైనందున నగరాలు, పట్టణాల్లో రోడ్లపై దృష్టి పెట్టాలి. త్వరగా రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి. నీటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. సముద్రతీరం వెంబడి వస్తున్న పరిశ్రమలు సముద్రపు నీటినే డీ శాలినేషన్ చేసి వినియోగించేలా చూడాలి. విశాఖ నగరంలో రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. భవిష్యత్తులో జనాభా పెరుగుతున్నందున పౌరులకు అసౌకర్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ముడసర్లోవ పార్క్ అభివృద్ధి, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో కమర్షియల్ కాంప్లెక్స్, మల్టీ లెవల్ కారు పార్కింగ్, భీమిలి, గాజువాక, అనకాపల్లిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి. విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం పనులను వేగవంతం చేయాలి. కన్వెన్షన్ సెంటర్, గ్రీనరీ పనులను వేగవంతం చేయాలి. విమానాశ్రయానికి వెళ్లే మార్గం వెంబడి సుందరీకరణ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. కృష్ణానది వెంబడి నిర్మించిన రక్షణగోడ వద్ద సుందరీకరణ చేపట్టాలి. జగనన్న కాలనీల్లో కూడా నీటి సంరక్షణపై దృష్టి పెట్టాలి.

## బైడెన్ వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారు: వైట్ హౌస్




వాషింగ్టన్ : భారత్-మిడిల్‌ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ ఒప్పందం హమాస్ దాడులకు కారణమైందని బైడెన్ పేర్కొన్నారంటూ మీడియాలో వస్తున్న వార్తలను గురువారం వైట్ హౌస్ తిరస్కరించింది. హమాస్ దాడులపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని పేర్కొంది. నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్స్ స్ట్రాటజిక్ కమ్యూనికేషన్స్ కో ఆర్డినేటర్ జాన్ కిర్బీ మీడియాతో మాట్లాడారు. 'అధ్యక్షుడు బైడెన్ వ్యాఖ్యలను మీరు తప్పుగా అర్థం చేసుకున్నారని నేను అనుకుంటున్నాను. రెండు దేశాల (ఇజ్రాయిల్ , సౌదీ అరేబియా) మధ్య సంబంధాలను సాధారణీకరించేందుకు ఉద్దేశించిన ఒప్పందాన్ని ఆయన విశ్వసిస్తున్నారు. ఇది రెండు దేశాల మధ్య సంబంధాల్లో ముఖ్యమైన అడుగని భావిస్తున్నారు. ఇదే హమాస్ దాడుల్ని ప్రేరేపించి ఉండవచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మాటలనే తప్పుగా అర్థం చేసుకున్నారని అనుకుంటున్నాను' అని అన్నారు. గురువారం ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడు బైడెన్ మాట్లాడుతూ.. హమాస్ దాడుల వెనక భారత్ - మిడిల్ ఈస్ట్ - యూరప్ ఎకనామిక్ కారిడార్ ప్రకటన కూడా ఒక కారణం అయి ఉండొచ్చున్నారు. దీనికి సంబంధించిన రుజువులేవీ తమ దగ్గర లేవని, అయితే అది కూడా కారణమని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ఇజ్రాయెల్ కోసం, ప్రాంతీయ సమైక్యత కోసం చేపట్టిన పురోగతి అయినందున.. ఎట్టి పరిస్థితుల్లో ఆ కారిడార్ విషయంలో వెనక్కి తగ్గమని బైడెన్ పేర్కొన్నారు.

## రష్యా అధికారులతో హమాస్ రాజకీయ ప్రతినిధుల భేటీ



మాస్కో : హమాస్ రాజకీయ విభాగానికి చెందిన ప్రతినిధులు రష్యా అధికారులతో మాస్కోలో గురువారం భేటీ అయ్యారు. ఈ సమావేశాన్ని రష్యా విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి మారియా జకోర్వా ధ్రువీకరించారు. అయితే ఈ సమావేశానికి సంబంధించిన ఇతర వివరాలను తెలిపేందుకు ఆమె నిరాకరించారు. హమాస్ పొలిటికల్ బ్యూరో ఉపాధ్యక్షుడు మూసా అబు మర్జుక్ ఈ ప్రతినిధుల బృందానికి నేతృత్వం వహించినట్లు రష్యా మీడియా తెలిపింది. కిడ్నాప్‌కు గురైన వ్యక్తుల భవిష్యత్తు గురించి చర్చించేందుకు తాను ఖతార్‌లో హమాస్ రాజకీయ ప్రతినిధులతో సమావేశమయ్యానని రష్యా ఉప విదేశాంగ మంత్రి మిఖాయిల్ బోగ్దనోవ్ తెలిపారు. పాలస్తీనా నేషనల్ అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ త్వరలో మాస్కోకు వెళ్లి రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరుపుతారని ఆయన సూచించారు. సుమారు 224 మంది ఇజ్రాయిలీస్‌ను హమాస్ గాజాలో బంధించిన సంగతి తెలిసిందే. వీరిలో వేర్వేరు జాతులకు చెందిన ముగ్గురు రష్యన్లు కూడా ఉన్నారని రాయబారి ఆంటోలీ విక్టోరోవ్ తెలిపారు. ఇజ్రాయిల్, హమాస్‌లు తక్షణమే కాల్పుల విరమణ ప్రకటించాలని గురువారం విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కోరారు. సుమారు 75 ఏళ్ల క్రితం వాగ్దానం చేయబడిన పాలస్తీనా ఏర్పాటుపై చర్చలను పున:ప్రారంభించాలని రష్యా పిలుపునిస్తోందని పునరుద్ఘాటించారు.

# సరికొత్త రాజకీయంతో జనసేనాని!



గుంటూరు, అక్టోబరు 27, : రాజకీయ విమర్శలు ఏ స్థాయికి దిగజారుతున్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయాలంటే అన్ని రంగాలకు చెందిన వ్యక్తులు ఉంటారు. వివిధ కులాలు, మతాల సమాహారం కూడా. మహిళలు సైతం రాజకీయాల్లో రాణిస్తున్నారు రాజకీయాల్లో ఔన్నత్యం అవసరం. ప్రత్యర్థి పార్టీలను, నేతలను సైద్ధాంతిక పరంగా విభేదించవచ్చు కానీ..వ్యక్తిగతంగా ఉండకూడదు. అయితే ఇదంతా గతం. ప్రస్తుతం రాజకీయాల్లో ప్రత్యర్థి అన్నమాట పక్కకు పోయింది. శత్రువు కంటే మించి అన్న భావన నెలకొంది. పగ, ప్రతీకార రాజకీయాలతో సమాజాన్ని కలుషితం చేస్తున్నారు. అధినాయకత్వాలే అటువంటి పరిస్థితిని కల్పిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లోపవన్ కళ్యాణ్ బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ఔన్నత్యం పాటిద్దామని సొంత పార్టీ శ్రేణులకు సూచించారు. ఇటీవల రాజకీయ విమర్శలు ఏ స్థాయికి దిగజారుతున్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయాలంటే అన్ని రంగాలకు చెందిన వ్యక్తులు ఉంటారు. వివిధ కులాలు, మతాల సమాహారం కూడా. మహిళలు సైతం రాజకీయాల్లో రాణిస్తున్నారు. ఈ తరుణంలో రాజకీయ విమర్శలు.. వ్యక్తిగత దాడులుగా మారుతున్నాయి. ఎదుటి మనిషిని పలుచన చేసేలా.. ఆత్మాభిమానాన్ని దెబ్బ కొట్టేలా.. వారి వృత్తిని అగౌరవపరిచేలా వ్యాఖ్యలు సాగుతున్నాయి. ఎదుటి మనిషి మనోభావాలు దెబ్బ తింటున్నాయి. సమాజంపై దుష్పరిణామాలు చూపుతు న్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఆరోగ్యకర రాజకీయ వాతావరణానికి పెను విఘాతంగా మారాయి. అయితే ఇటువంటి వ్యాఖ్యలకు ఏపీ రాజకీయాల్లో తొలి భాధితుడు పవన్ కళ్యాణ్. పార్టీ ఆవిర్భావం నుంచి ఏపీ శ్రేయస్సు కోసం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, వేస్తున్న అడుగులతో రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అవుతున్నారు. ఆయన వ్యక్తిగత జీవితంపై మాట్లాడని వైసీపీ నేత లేరు. ఆయన సినిమా జీవితంపై కూడా అవాకులు చవాకులు పేలుతున్నారు. తన వ్యక్తిగత జీవితం పై మాట్లాడవద్దని చాలా సందర్భాల్లో పవన్ కళ్యాణ్ కోరుతూ వచ్చారు. కానీ సాక్షాత్ సీఎం జగనే పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. అయితే విసిగి వేశారి పోయిన పవన్ తాను వ్యక్తిగతంగా మాట్లాడనని.. విధానపరంగా మాట్లాడుతానని.. ప్రభుత్వ వైఫల్యాలపై మాత్రమే కామెంట్స్ చేస్తానని తేల్చి చెప్పారు.

## మరో టిఎంసి మంత్రిపై వేటు..

### పిడిఎస్ అక్రమాల కేసులో అటవీశాఖ మంత్రి అరెస్ట్



కోల్‌కతా : పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి)కి చెందిన మరో మంత్రిపై కేంద్రం వేటు వేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థలో (పిడిఎస్) అక్రమాలకు పాల్పడ్డారనే అరోపణలతో అటవీశాఖ మంత్రి జ్యోతిప్రియా మల్లిక్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి ) అరెస్ట్ చేసింది. ఆయన పిడిఎస్ ఇన్‌చార్జ్‌గానూ వ్యవహరిస్తున్నారు. గురువారం నుండి సుమారు 20 గంటల పాటు ఆయనకు చెందిన ఎనిమిది ప్లాట్లలో ఈడి అధికారులు సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని సాల్ట్‌లేక్‌లో ఉన్న ఆయన నివాసం నుండి శుక్రవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. (మిగతా 2లో..)

## 2024లో తెదేపా, జనసేన

# విజయం ఖాయం: భువనేశ్వరి



శ్రీకాళహస్తి: వైకాపా వాళ్లది ధన బలమైతే.. తెలుగుదేశం పార్టీది ప్రజా బలమని నారా భువనేశ్వరి అన్నారు. 2024లో వచ్చే కురుక్షేత్ర సంగ్రామంలో తెదేపా-జనసేన కూటమి అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు..'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేసిన సభలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే మన దేశాన్ని నడిపిస్తోందన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేసే పాలకులు మంచివారైతేనే ప్రజలకు మేలు జరుగుతుందని, చెడ్డవారైతే ప్రజలకు కీడు జరుగుతుందని అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. ఏపీ అంటే ఇప్పుడు .. కమీషన్ కోసం కంపెనీలను బెదరగొట్టడం, కరెంటు బిల్లుల గురించి అడిగితే కేసులు పెట్టడం, నిత్యావసరాల ధరలు అధికంగా ఉన్న రాష్ట్రం, రాజధాని లేని రాష్ట్రంగా మారిందని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. "ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు ఆత్మగౌరవం తీసుకొస్తే.. చంద్రబాబు ఆత్మవిశ్వాసం తెచ్చారు. అలాంటి వ్యక్తిని 49 రోజులుగా జైల్లో పెట్టారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం తప్పా, అమరావతి రాజధాని నిర్మించడం తప్పా, పోలవరం కట్టడం తప్పా. ఆయన చేసిన నేరం ఏమిటి?" అని భువనేశ్వరి ప్రశ్నించారు..

# నన్ను అంతమొందించేందుకు కుట్ర

### ఏసీబీ కోర్టు జడ్జికి చంద్రబాబు లేఖ



రాజమండ్రి: "నేను జైలుకు వచ్చినప్పుడు అనధికారికంగా వీడియోలు, ఫొటోలు తీశారు. నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఈ తరహా వీడియో ఫుటేజ్ రిలీజ్ చేశారు. నన్ను అంతమొందించేందుకు వామపక్ష తీవ్రవాదులు కుట్ర పన్నుతున్నారు. కుట్రపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీకి లేఖ కూడా వచ్చింది. ఆ లేఖపై ఇప్పటి వరకు పోలీసు అధికారులు ఎలాంటి విచారణ చేపట్టలేదు..

**కొంతమంది ఖైదీలతో నా భద్రతకు తీవ్ర ముప్పు**

జైలులో అనేక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు దుర్మార్గులు జైలులోకి గంజాయి ప్యాకెట్లు విసిరారు. తోటలో ఉన్న కొంతమంది ఖైదీలు గంజాయిని పట్టుకున్నారు. ఖైదీల్లో 750 మంది తీవ్ర నేరాలకు పాల్పడినవారు ఉన్నారు. కొంతమంది ఖైదీల వల్ల నా భద్రతకు తీవ్ర ముప్పు పొంచి ఉంది. ఈనెల 6న జైలు ప్రధాన ద్వారం మీదుగా డ్రోన్ ఎగురవేశారు. ములాఖత్‌లో నన్ను కలిశాక వారి చిత్రాల కోసం డ్రోన్ ఎగురవేశారు. నాతోపాటు నా కుటుంబసభ్యులకు కూడా ప్రమాదం పొంచి ఉంది" అని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు..

## ఇండియన్ క్రిస్టియన్ స్కూల్ డైరెక్టర్ బొంతా ఏసుదాసు కుటుంబాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ..



పల్నాడు జిల్లా నరసరావుపేట అక్టోబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి ): నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడు రోడ్డు లోనే ఇండియన్ క్రిస్టియన్స్ స్కూల్ డైరెక్టర్ బొంతా ఏసుదాసు కుటుంబాన్ని ఈ రోజు నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. నరసరావుపేట పట్టణంలోని 9వ వార్డులోని స్థానిక శ్రీనివాస్ నగర్ లో బొంతా ఏసుదాసు నివాసం వద్ద మృతి చెందిన పార్ధువదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏసుదాసు కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, తొమ్మిదో వార్డు వైసిపి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల సంరక్షణ కోసం పశుశాల నిర్మాణం ఏర్పాటు



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి:కృష్ణాజిల్లాలో కంకిపాడు లో 4 విస్తీర్ణం నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్నటువంటి పశువుల హాస్పిటల్ లోనే ఒక ఎకరం స్థలాన్ని ఈ పశువుల సంరక్షణ కోసం ప్రత్యేకంగా నిర్మాణం చేయడానికి 25 లక్షలు మంజూరైనట్లు "డిస్ట్రిక్ట్ అనిమల్ హస్బండ్రీ ఆఫీసర్" డి శ్రీనివాసరావు తెలియజేశారు. దీని ముఖ్య ఉద్దేశం అక్రమ రవాణాకు గురవుతున్నటువంటి పశువులను రక్షించి వాటిని ఇక్కడికి చేర్చి సంరక్షించడం కొరకు అని తెలియజేశారు.ఇదే సమావేశంలో ప్రతి ఒక్క నియోజకవర్గానికి ఒక ల్యాబ్ ఉంది, ప్రస్తుతం వర్కింగ్ కండిషన్ లోనే ఉన్నాయి.అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 20 మంది ఏహెచ్ఎల్ స్థాయి నుంచి వారిని విలేజ్ అసిస్టెంట్ గా ప్రమోట్ చేస్తున్నట్లు కూడా తెలియజేశారు ఈ ప్రక్రియ ఒకటి రెండు రోజుల్లో పూర్తికానున్నట్లు కూడా ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.అలాగే ఈ సమావేశంలో పామర్రు పశువైద్యశాల డాక్టర్ సిహెచ్ శశి కుమార్ కూడా పాల్గొన్నారు..

## 440 మండలాల్లో మైనస్ వర్షపాతం

విజయవాడ, అక్టోబరు 27, : రాష్ట్రంలో కరువు తీవ్ర రూపం దాల్చింది. ఖరీఫ్ పంటలకు అక్టోబర్‌లో కురిసే వర్షాలు కీలకం కాగా, సరిగ్గా ఇప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావం తిష్టవేసింది. ఈ నెల 1 నుంచి 27 వరకు పడాల్సిన సాధారణ వర్షంలో ఏకంగా 89 శాతం తక్కువ వర్షం నమోదైంది. అన్ని జిల్లాలూ అత్యల్పవర్షం కేటగిరిలో మగ్గుతున్నాయి. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ, ఈశాన్య రుతుపవనాల ఆగమనం తరుణంలో సాధారణంగా వానలు కురుస్తాయి. అక్టోబర్, నవంబర్ నెలల్లో బంగాళాఖాతంలో తుపాన్లు ఏర్పడతాయి. కానీ ఈ మారు చినుకు పడకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. అసలే ఖరీఫ్ సీజన్ మొదటి నుంచీ వర్షాభావం నెలకొంది. దాంతో లక్షల ఎకరాల్లో పంటలు సాగు కాలేదు. సాగైన పంటలకు రక్షక తడులు ఖర్చుతో కూడుకున్నాయి. ఈ సమయం లోనైనా వానలు పడతాయని, వేసిన పంటలకు ఊపిరి పోస్తాయని ఆశగా ఎదురు చూస్తుండగా, ఇప్పుడు కూడా అన్నదాతలకు నిరాశే ఎదురైందిఅక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకు నార్మల్ వర్షం 126.9 మిల్లీమిటర్లకు గాను కేవలం 13.7 మిమీ కురిసింది. ప్రాంతాలవారీగా చూస్తే కోస్తాలో 88 శాతం, రాయలసీమలో 90 శాతం మేర లోటు వర్షపాతం నమోదైంది. కర్నూలులో 99 శాతం తక్కువ వర్షం కురిసింది. రాష్ట్రంలో ఇదే కనిష్ట వర్షపాతం. అంటే ఈ 24 రోజుల్లో కర్నూలు జిల్లాలో అస్సలు చినుకు పడనట్లే లెక్క. ఆ తర్వాత నెల్లూరులో 98 శాతం తక్కువ వర్షం కురిసింది. ఇక్కడ కూడా అదే పరిస్థితి. చిత్తూరులో 66 శాతం తక్కువ వర్షం పడింది. అన్ని జిల్లాల్లోకెల్ల ఉన్నంతలో మెరుగైన జిల్లా ఇదే. వర్షపు లోటు 90 శాతం కంటే ఎక్కువ ఉన్న జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్‌టిఆర్, గుంటూరు, అనంతపురం, అన్నమయ్య, నంద్యాల, వైఎస్ఆర్, శ్రీసత్యసాయి.ఖరీఫ్ మొదటి నుంచీ చూసినట్లయితే జూన్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య నార్మల్ వర్షం 719.6 మిమీ పడాల్సి ఉండగా 504 మిమీ పడింది. లోటు 29.8 శాతం. ఏకంగా 18 జిల్లాల్లో తక్కువ వర్షం నమోదైంది. కేవలం 8 జిల్లాల్లోనే సాధారణ వర్షం పడింది. రాష్ట్రంలో అర్బన్, రూరల్ కలుపుకొని 669 మండలాలుండగా మంగళవారం సాయంత్రానికి 440 మండలాల్లో మైనస్ వర్షం నమోదైంది. మరీ 32 మండలాల్లో దుర్భిక్షం నెలకొంది. అక్టోబర్‌లో తీవ్ర వర్షాభావం నెలకొనడంతో ఖరీఫ్ పంటలు ఎండుతున్నాయని, భూగర్భజలాలు లోతుల్లోకి పోతున్నాయని, విద్యుత్ కోతలు పంటలను సర్వనాశనం చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఆంధ్ర రాష్ట్రంలో తాగునీరు సాగునీరు లేక

# రైతులు ఇబ్బందులు పడుతున్నారు





పల్నాడు జిల్లా. నరసరావుపేట. అక్టోబర్ 27 (ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్ర రాష్ట్రంలో రైతులు తాగునీరు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న జగన్ ప్రభుత్వం పట్టినట్టుగా వ్యవహరిస్తుందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ఇన్చార్జ్ జీవి ఆంజనేయులు నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షులు జివి. ఆంజనేయులు అధ్యక్షతన జిల్లా ఇంచార్జిలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కన్నా లక్ష్మి నారాయణ , మాజీ ఎమ్మెల్యే, పెదకూరపాడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మాలపాటి శ్రీధర్ , నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు. అనంతరం జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రస్తుతం సాగు నీరు, త్రాగు నీరు లేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించారు. అనంతరం రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి సాగు నీరు, త్రాగు నీరు వెంటనే విడుదల చేయాలని, పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని నిరసన తెలియజేసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు జివి. ఆంజనేయులు మాట్లాడుతూ ....రాష్ట్రంలో ఈ రోజు రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉందని, రైతులను ఆదుకోలేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని అన్నారు. కళ్ళ ముందు పంట ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా లో ఉన్న మంత్రులు అంబటి రాంబాబు, విడుదల రజిని కష్టాల్లో ఉన్న రైతుల గురించి స్పంధించలేదన్నారు. రోజుల్లో సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ..జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక రాష్ట్రంలో అతివృష్టి లేదా అనావృష్టి జరిగిందన్నారు. కనీసం ఆరుదలకి అయినా నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలనే స్పృహ కూడా వైసీపీ నేతలకు లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అనేది ఒక వ్యాపార కంపెనీగా మారిందని, వాళ్ళు కేవలం ప్రతి రోజూ డబ్బులు ఎంత వస్తున్నాయి అనేది మాత్రమే చుసుకుంటూన్నార న్నారు. జగన్ సీఎం అయ్యాక రైతులు నట్టేట మునిగారన్నారు. నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ..ఆర్.బి.కే లో రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పని ముట్లు కూడా ఇవ్వడం లేదని, మేము రైతు ప్రభుత్వం అని సీఎం జగన్ పదే పదే డబ్బాలు కొడతారు తప్ప రైతుల కష్టాలు పట్టించుకోవటం లేదన్నారు. జిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని, ఒక్క అధికారి అయినా నష్ట పోయిన రైతులను పరామర్శించారా అని అన్నారు. కల్లుండి చూడలేదు, చెవులు ఉండి వినలేదు అన్నట్టుగా వైసీపీ ప్రభుత్వ తీరు ఉందన్నారు. పంట దెబ్బతిన్న రైతులను కలెక్టర్ స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధులు గొట్టిపాటి జనార్ధన్ బాబు, పెమ్మసాని నాగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు ముంద్రు సుబ్బారావు, కన్నెదర వసంతరావు, కార్యదర్శులు కోమటినేని శ్రీనివాసరావు, గుర్రం నాగ పూర్ణచంద్రరావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, జిల్లా తెలుగు రైతు నాయకులు మందలపు వెంకటరత్నం, కోడె హనుమంతరావు, తిరుమలశెట్టి ఏడుకొండలు, ఐనాల కోటేశ్వరావు, రుద్రాల అచ్చారావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు తోక వెంకట్రావు, రావిపాటి నానయ్య, గోపాలం శివయ్య, మామిడి చంద్ర శేఖర్, కారుమంచి శివయ్య తదితర తెలుగు రైతు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాసాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజాసాధికారతే లక్ష్యంగా, అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. శుక్రవారం 01 వ డివిజన్ 001 వ వార్డు సచివాలయం పరిధిలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉద్ధంటి సునీతతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. షిరిడీ సాయి నగర్లో విస్తృతంగా పర్యటించి.. 238 గడపలను సందర్శించారు. నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమాన్ని ఈ కార్యక్రమం ద్వారా పుస్తక రూపంలో ప్రజల ముందు ఉంచుతున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. విద్య, వైద్యం, పారిశ్రామికీకరణ, పాలన రంగాల్లో మెరుగైన ప్రగతిని కనబరుస్తూ ఈ ప్రభుత్వం బహుముఖంగా పనిచేస్తున్నట్లు చెప్పారు.తెలుగుదేశం హయాంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన గుణదల ప్రాంతానికి ఈ ప్రభుత్వంలో కొత్త కళ వచ్చిందని మల్లాది విష్ణు అన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో, ఈ ప్రభుత్వంలో ఎలా ఉన్నాయో ప్రజలందరూ గమనించాలన్నారు.రాష్ట్రంలో ఒక్క ఓటు, సీటు లేని పార్టీలు పనిగట్టుకుని చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు.చంద్రబాబు అరెస్ట్ పై టీడీపీ ఆడుతున్న సింపథీ డ్రామాలను కట్టిపెట్టాలని మల్లాది విష్ణు అన్నారు. నిజం గెలిచింది కాబట్టే బాబు ఇవాళ జైల్లో ఉన్నారన్నారు. అయినా సొంత పార్టీ నాయకులకే చీమ కుట్టినట్లు లేదని అటువంటిది బాబు కోసం ప్రజల గుండెలు ఆగుతున్నాయని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మరోవైపు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సామాజిక విప్లవం విరాజిల్లుతోందని మల్లాది విష్ణు అన్నారు. పరిపాలనలో సీఎం జగన్ ఏవిధంగా సామాజిక న్యాయం చేశారన్నది ప్రజలు తెలియజేప్పేందుకు చేపట్టిన బస్సు యాత్రను మొదటి రోజు ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొండా మహేశ్వరరెడ్డి, ఆళ్ల ప్రసాద్ రెడ్డి, ఉద్ధంటి సురేష్, బండి వేణు, యలమంద, మండాది వెంకట్రావు, తుంగం ఝాన్సీ, అప్పలనాయుడు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలు డాక్టర్ వైయస్సార్ మానస పుత్రికలు



నూజివీడు, అక్టోబర్ 27, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులలో అత్యధిక ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంతో ఎమ్మెల్యే ప్రతాప్ శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మానస పుత్రికగా ట్రిపుల్ ఐటి లను పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిరుపేద కుటుంబాలలోని ప్రతిభ కలిగిన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకునే రీతిలో ఇంజనీరింగ్ విద్యను అందించాలని సదాశయంతో శ్రీ రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయాన్ని స్థాపించినట్లు తెలిపారు. ఈ యూనివర్సిటీ పరిధిలో ట్రిపుల్ ఐటీ కళాశాలలను ఏర్పాటు చేసి ఏటా పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రవేశాలు కల్పిస్తున్నట్లుగా తెలిపారు. ట్రిపుల్ ఐటీ లలో విద్యనభ్యసించిన ప్రతి ఒక్కరికి బంగారు భవిత లభిస్తుందన్నారు. ఇంజనీరింగ్ పూర్తయ్యే సమయానికి క్యాంపస్ సెలక్షన్ల ద్వారా దేశీయ, విదేశీ అవకాశాలు ఎన్నో లభిస్తున్నట్లుగా వివరించారు. సీట్లు సాధించిన ఒక్కొక్క విద్యార్థికి షీల్డ్ తో పాటు 5 వేల రూపాయల చొప్పున నగదు అందించారు. మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కలల సాకారం మేరకు ఇక్కడ చదివిన విద్యార్థులు దేశానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మరో టిఎంసి మంత్రిపై వేటు..

(మొదటి పేజీ తరువాయి)

"కుట్రలో నేను బాధితుడిని" అని అరెస్ట్ సమయంలో జ్యోతిప్రియా మల్లిక్ మీడియాతో పేర్కొన్నారు. తన అరెస్టులో ప్రతిపక్ష బిజెపి నేత సువేందు అధికారి పాత్ర ఉందని అన్నారు. ఈ కేసు 2020-21 నాటిది. ఈ కేసుకు సంబంధించి రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర పోలీసుల విచారణ అనంతరం ఈడి ఈకేసును చేపట్టింది. ఇదే కేసుకు సంబంధించి జ్యోతిప్రియా మల్లిక్ సన్నిహితుడు, వ్యాపారవేత్త బాకీబుర్ రెహ్మాన్‌ను ఈడి గతవారం అరెస్ట్ చేసింది. ఆయన పేరిట సుమారు రూ. 100 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు ఈడి పేర్కొంది. ఈడి అదుపులోకి తీసుకున్న వారిలో జ్యోతిప్రియా మల్లిక్ రెండో సిట్టింగ్ మంత్రి కావడం గమనార్హం. గతేడాది ఉపాధ్యాయుల నియామక కుంభకోణంలో విద్యాశాఖ మంత్రి పార్థ చటర్జీని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అధికార పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో పాటు విద్యాశాఖ అధికారులు అరెస్టయ్యారు. మంత్రి నివాసంపై ఈడి దాడులపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. ఆయన అస్వస్థతతో ఉన్నారని, దాడుల సమయంలో అయనకు ఏమైనా జరిగితే తాను ఇడి, బిజెపిలపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తానని అన్నారు.

## మానవత్వం చాటిన గండేపల్లి మండల సాక్షి విలేఖరి నేదురి శ్రీధర్



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి.:ప్రస్తుత తరుణంలో ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటూ, వేగంగా పరుగెడుతున్న కాలాన్ని ఎదురొడ్డి జీవన శైలీనీ గడుపుతున్నారు. మానవ సేవే మాధవ సేవ అని నానుడి మాటను పాటిస్తూ తనకు తోచిన విధంగా సాయం చేస్తు మతిస్థిమితం కోల్పోయిన వారికి సేవలందిస్తు పలువురి అభిమానాన్ని పొందుతున్నాడు.గండేపల్లి మండలం సాక్షి విలేఖరిగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ జగ్గంపేట ఎన్ హెచ్ ఫైవ్.16 రోడ్ లో గుర్తుతెలియని మహారాష్ట్ర కి చెందిన మతిస్థిమితం లేని వ్యక్తి కొద్దికాలంగా హైవే రోడ్లపై తిరగడం .అంతేకాకుండా వికలాంగుడిగా ఉండటం. గమనించిన శ్రీధర్ అతనిని శుభ్రపరిచి దుస్తులు ధరింపజేసి ఆహారం అందించడం జరిగింది. గతంలోనూ ఒరిస్సాకు చెందిన వ్యక్తి కి ఇదే విధంగా చేయడం జరిగింది. మహారాష్ట్రకు చెందిన యువకుడు ఇబ్రహీం అని ఒరిస్సా కు చెందిన వ్యక్తి విజయకు వీరిద్దరికీ క్షవరం చేయించి వస్త్రాలు ధరింప చేయించడం జరిగింది. అలాగే ఫంక్షన్స్ లో మిగిలిన ఆహార పదార్థాలు, సొంత ఖర్చుతో తయారు చేయించిన ఆహార పదార్థాలు తీసుకువచ్చి పలువురి పేదవారి కడుపు నింపడం జరుగుతుంది. ఈ సందర్భంగా శ్రీధర్ చేస్తున్న సేవా కార్యక్రమానికి స్నేహితులతో పాటు చూపరులు మెచ్చుకుంటూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి: సిఐటియు, డివైఎఫ్ఐ



ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ :రాష్ట్రం విభజన చట్టంలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని విభజ చట్టంలో పొందుపరిచినటువంటి హామీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ ప్రజారక్షణ బేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని. సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని లు పిలుపునిచ్చారు ఈరోజు ఉదయం సిఐటియు డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో డోర్ టు డోర్ తిరిగి బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని లు మాట్లాడుతూ......... విభజన చట్టంలో పొందుపరిచినటువంటి హామీలలో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని వారు తెలిపారు చదువుకున్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు లేక ఇతర దేశాలకు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి చాలీ చాలినటువంటి జీతాలు తీసుకొని జీవిస్తున్నారని రాయలసీమ ముందుగానే వెనకబడిన ప్రాంతం కాబట్టి చాలామంది నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాలు రావు అని నిరుత్సాహంతో ఆత్మహత్యలు చేసుకున్నటువంటి పరిస్థితి మన జిల్లాలో కూడా ఉందన్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని లేని పక్షంలో కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆందోళన పోరాటాలు చేపడతామని వారి తెలిపారు రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తున్న రాష్ట్రానికి ఇచ్చిన ప్రత్యేక హోదా పోలవరం ప్రాజెక్టు కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ విభజన హామీలను ఇచ్చిన ఏ ఒక్క హామీ నేటికీ అమలు కాలేదని రాష్ట్ర ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలువున మోసం చేసిన ప్రభుత్వాలను విభజన హామీల అమలు చేయకపోగా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తుందని దేశంలో బిజెపి మత విద్వేషాలు రాజేస్తుందని మైనార్టీలకు భద్ర లేకుండా పోతుందని కార్మికుల హక్కులను కాల రాసేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని రాష్ట్రాల హక్కులను హరిస్తూ ఏకపక్షంగా నిర్ణయాలను రుద్దుతుందని దేశంలో విద్యా వైద్యం ప్రైవేట్ కరించడం వలన సామాన్య మధ్యతరగతి ప్రజానీకానికి అవి భారంగా మారాయని ప్రభుత్వ రంగాన్ని ప్రజల ఆస్తుల్ని అంబానీ ఆదానులకు దోచి పెడుతుందని తద్వారా నిరుద్యోగం రికార్డ్ స్థాయిలో పెరిగిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కార్పొరేట్ సేవలో తరిస్తూ కృష్ణపట్నం గన్నవరం మేజర్ పోర్టులతో పాటు రాష్ట్ర ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని వారు తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువత యువకులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు కావున సిపిఎం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా రక్షణ బేరి పేరుతో రాష్ట్ర వ్యాప్త బస్సుయాత్ర నిర్వహిస్తుందని ఈ బస్సు యాత్ర నవంబర్ 1 తేదీన బద్వేల్ పట్టణానికి చేరుకుంటుందని ఈ సందర్భంగా నాలుగు రోడ్ల కూడలి నందు జరిగే భారీ బహిరంగ సభను పట్టణ ప్రజలు నిరుద్యోగ యువతీ యువకులు విద్యార్థులు అభ్యుదయ వాదులు ప్రజాస్వామ్య మేధావులు కళాకారులు ప్రజాసంఘాల నాయకులు ప్రతి ఒక్కరు బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పట్టణ నాయకులు ఆంజనేయులు, సురేంద్ర సిఐటియు నాయకులు సుబ్బారాయుడు ,రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి: తెలంగాణ బ్రాహ్మణ పరిషత్..




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బ్రాహ్మణులకు పౌరోహిత్యం కుల వృత్తిగా ప్రకటించాలని,బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు మంజూరు చేయాలని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు గంగు కృష్ణ చైతన్య తెలిపారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2015 లో కీ.శే. గంగు భాను మూర్తి స్థాపించిన తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ బ్రాహ్మణ జాతిలోని అన్ని శాఖల వారిని ఒకే తాటి మీదకు తీసుకురావడానికి, బ్రాహ్మణ స్థితిగతులను మెరుగు పరుచుటకు ఒక లక్ష్యంతో బ్రాహ్మణ పరిషత్ స్థాపించడం జరిగిందన్నారు.బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు మంజూరు చేయాలని,బ్రాహ్మణులకు పౌరోహిత్యం కుల వృత్తిగా ప్రకటించాలని,కరుణీక వ్యవస్థ పునరుద్ధించాల్సిన డిమాండ్లు ఉన్నందున కరుణీకులకు జీవన భద్రత కల్పించే విధంగా తక్షణమే నిర్ణయం తీసుకోవాలన్నారు.తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విధివిధానాలు బహిర్గతంచేయాలని,సంక్షేమ పరిషత్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణ కులగణన తక్షణమే నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పోచంపల్లి రమణా రావు, బిన్నూరి ప్రశాంత్, గోబ్బురు శైలజ, డి. శిరీష్ ఫణి కుమార్, రాధిక, మోహన్ రావు, రఘుచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 29 న సైబర్ టవర్ సిల్వర్ జూబ్లీ వేడుకలు...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):దేశంలో మొదటి హైటెక్ సిటీ, ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారి ఖ్యాతిని ప్రతిబింబింప చేసే విధంగా నిర్మాణం జరిగిన హైదరాబాద్ సైబర్ టవర్స్ నిర్మాణం జరిగి 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గచ్చిబౌలి లోని బాలయోగి స్టేడియంలో ఈ నెల 29 న సిల్వర్ జూబ్లీ వేడుకలను ఏర్పాటు చేస్తున్నట్లు ఐ టి ఉద్యోగులు తెలిపారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐ టి ఉద్యోగి తేజస్విని మాట్లాడుతూ చంద్రబాబుకు కృతజ్ఞత సంగీత విభావరి పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు,సైబర్ టవర్స్ నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునాది వేసి 25 ఏండ్లు గడిచిన సందర్భంగా అభివృద్ధి ప్రధాతకు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సంగీత విభావరి నిర్వహించనున్నామని ఐటీ ఉద్యోగుల ప్రతినిధి తేజ తెలియజేశారు. ఎంతో దూరదృష్టితో అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర నిర్మాణం గావిస్తూ భావిభారత తరాల తెలుగు యువతరాలకు స్పష్టమైన భవిష్యత్తు అందించిన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తాము ఎంతో రుణపడి ఉంటామని, తెలుగు రాష్ట్రాలకు ఐటీ ని పరిచయం చేస్తూ దేశ విదేశాలలో ఐటీ రంగంలో,సాఫ్ట్వేర్ రంగంలో ఈరోజు అగ్రగాములుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ గొప్పతనం కేవలం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది అని తెలిపారు, ఇప్పటివరకు ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన ముఖ్యమంత్రి కి ఇలాంటి సంగీత విభావరితో కృతజ్ఞతలు తెలియజేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష



కడప జిల్లా అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి.): పోరుమామిళ్ల పోరుమామిళ్ల మండలం రంగసముద్రం సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా , ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా ప్రతాప్ , పంచాయతీరాజ్ అడ్వైజర్ నాగార్జున రెడ్డి, జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రవేశపెట్టినదే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాష్ట్రంలోని ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా ఇంటింటి సర్వే ద్వారా అనారోగ్యంతో వున్న వారిని గుర్తించి, వైద్య శిబిరాలను నిర్వహించి చికిత్స అందించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ప్రవేశపెట్టిన కార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష అని తెలిపారు ఈ కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ రవి ప్రకాష్ , జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, కళ్యాణ్ చక్రవర్తి, పోరుమామిళ్ల మండల నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, డాక్టర్ లు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు..

## ఈ నెల 30,31 న జరిగే అమృత వనం ఏర్పాటు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :జగ్గంపేట మండలంలో అన్ని గ్రామాల నుండి సేకరించిన మట్టిని ఈ నెల 30,31 న జరిగే అమృత వనం ఏర్పాటు మరియు అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా స్తూపన్ని ఏర్పాటు చేసే కార్యక్రమానికి వెళ్తున్న మన జగ్గంపేట మండలం తరుపున నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ గుణశేఖర్ మరియు మణికర్ణిక యువజన సంఘ టీం మెంబెర్స్ ఉపేంద్ర మరియు కిషోర్ లకు అమృత కళాశాన్ని ఎంపీడీఓ వసంత కుమార్ గారు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికర్ణిక యువజన సంఘ సభ్యులు గున్నబత్తుల వీరబాబు మరియు ఎంపీడీఓ ఆఫీస్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## ఉర్దూ కళాశాలను తనిఖీ చేసిన డిఐఓ



రాజంపేట : రాజంపేట ప్రభుత్వ ఉర్దూ జూని యర్ కళాశాలను తనిఖీ చేసిన అన్నమ య్య జిల్లా డిస్ట్రిక్ ఇంట ర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కృష్ణయ్య శుక్రవారం డి ఐ ఓ రాజంపేట లోని ప్రభు త్వ ఉర్దూ కళాశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళాశాలలో ఉన్న రికార్డులను పరిశీలించారు, కళాశాలలో ఉన్న సిబ్బందిని వారి పనితీరును పరిశీలించి ఈ ఏడాది మంచి రిజల్ట్ సాధించాలని ఇప్పటి నుంచే ప్రత్యేక తరగతులు తీసుకొని విద్యార్థులకు మంచి విద్య బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇందన పొదుపు ప్రతి ఒక్కరూ పాటించాలి

## డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏడుకొండలు




పల్నాడు జిల్లా. నరసరావుపేట .అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి.): లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ అవగహనా సదస్సు స్థానిక సత్తెనపల్లి రోడ్డు లో గల ఆదిత్య గృహ సముదాయం లో గల హౌస్ హోల్డర్స్ తో నిర్వహించాము అని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. ఏడుకొండలు తెలిపారు విద్యుత్ పొదుపు పై అనేక సూచనలు చేశారు, ముఖ్యంగా బ్యూరో అఫ్ ఎనర్జీ ఏఫిషన్సీ కలిగిన స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ గృహోపకారణాలు వాడాలి అని, విద్యుత్ అవసరం లేని చోట స్విచ్ అఫ్ చేయాలి అని, విద్యుత్ పొదుపు వల్ల బిల్లు తగ్గి డబ్బు ఆదా అవుతుంది అని పేర్కొన్నారు. గృహ సముదాయము ప్రెసిడెంట్ సుబ్రమణ్యం మాట్లాడుతూ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ అవగహనా సదస్సు మా వద్ద నిర్వహించిన విద్యుత్ శాఖ వారికి ధన్యవాదములు అని, ఈ సదస్సు ద్వారానే విద్యుత్ పొదుపు కార్యక్రమం ఈ రోజు నుండే పాటిస్తాము అని పేర్కొన్నారు.గృహ వినియోగదారుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో యల్. ఈ. డి బలుపులు ఇచ్చారు అని, అదేవిదంగా స్టార్ రేటింగ్ కలిగిన ఫ్యాన్లు ట్యూబ్ లైట్స్ ఏమైనా ఏర్పాటు చేస్తారా అని కోరారు. దీని పై డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏడుకొండలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తే తప్పకుండ పంపిణి చేస్తాము అని, ప్రతి ఒక్కరూ విద్యుత్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 గురించి తెలుసుకోవాలి అని తెలిపారు. ఏ ఈ రఫీ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లి%శీ%పు చేయడం ఆలవారుచుకోవాలి అని డిజిటల్ ద్వారానే ఆన్ లైన్ పేమెంట్ చేయండి అని కోరారు. ప్రోగ్రాం కన్వినర్ ఆర్. బంగారయ్య ముందుగా కరపత్రాలు పంపిణి చేశారు,పాల్గొన్న వారిచేత ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీది బస్సుయాత్ర కాదు.. అంతిమయాత్ర



నరసాపురం, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): సామాజిక సాధికార యాత్ర పేరుతో వైసీపీ నిర్వహిస్తున్న బస్సు యాత్ర ఆ పార్టీకి అంతిమయాత్రని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడులు విమర్శించారు. స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన బస్సు యాత్రకు నరసాపురం నియోజకవర్గం లోని ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించడం దారుణమని పార్టీ కార్యక్రమాలకు స్కూళ్లను మూసివేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలకు స్కూళ్లకు సంబంధం లేకుండా మీటింగులు నిర్వహించేవారని కాని వైసీపీ ప్రభుత్వం తమ పార్టీ మీటింగుల కోసం స్కూళ్లను మూసివేయించి పాఠశాలలకు చెందిన బస్సులును తమ బస్సు యాత్రకు జనాలను తరలించేందుకు ఉపయోగిస్తున్నారని ఇంత దౌర్భాగ్య ప్రభుత్వాన్ని ఇంతవరకు చూడలేదని ఈ ప్రభుత్వం విఫల ప్రభుత్వమని వారు విమర్శించారు. ఈ ప్రభుత్వంలో ఒక ప్రాజెక్టు గానీ, ఒక అభివృద్ధి కార్యక్రమం గానీ నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ పేపని చేయలేని అసమర్థ ప్రభుత్వమని అన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసిన ఏపనినీ పూర్తి చేయాలని ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, బళ్ళ శ్రీను కొలచన శ్రీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## 114వ రోజు కొనసాగుతున్న పవన్ అన్న ప్రజా బాట



రాజంపేట/సందలూరు ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలంలోని పాటూరు పంచాయతీలో 114వ రోజు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ వారి సమస్యలను ఆరా తీశారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛ కూడా లేకుండా బ్రతుకు తున్నామని ఈ ప్రభుత్వానికి ఓట్ల రూపంలో తగిన బుద్ధి చెప్పాలని ఆ గ్రామ ప్రజలకు వివరించారు. అక్కడ ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాబోవు ఎలక్షన్స్ లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే స్వేచ్ఛ అభివృద్ధి మార్గంలో నడుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర్ పంతులు ,గోపి, పోలిశెట్టి శ్రీనివాసులు, చౌడయ్య, జనసేన వీర మహిళలు జెడ్డా శిరీష,మాధవి, పాల్గొన్నారు.

# స్కూల్ ఎడ్యుకేషన్ కమిషన్ ఉత్తర్వులను అమలు పరచాలి



ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ : ఈనెల 17వ తేదీన విజయవాడలో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషన్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో జరిగిన సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్న ప్రవేట్ టీచర్లు మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి న్యాయపరంగా బ్యాంకు ఖాతాల ద్వారా జీతాలు ఇవ్వాలని, ఆరోగ్య బీమా చెల్లించాలని, ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా సిబ్బందిని తొలగించకూడదని, అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వం సెలవులు మంజూరు చేయాలని, ఈ విధంగా రావలసిన హక్కులను కచ్చితంగా అమలుపరిచే విదంగా విద్యాశాఖ అధికారులైన, ఆర్ జేడీలు, డీఈవోలు, చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఉత్తర్వులు ఇవ్వడం జరిగినది. కాబట్టి వాటిని అన్ని జిల్లాలలో కచ్చితంగా అమలుపరచాలని ప్రవేట్ టీచర్స్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంటా వెంకటయ్య యాదవ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కంప్యూటర్ అధ్యాపకులు శ్రీనివాసుల రెడ్డి మరియు కామర్స్ అధ్యాపకుడు మరియదాస్ మొదలగు ప్రవేట్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 28,అక్టోబరు 2023

# ఈ యుద్ధం ఈనాటిది కాదు, ఆగేదీ లేదు

ప్రపంచ మతాలన్నీ ఆసియా ఖండంలోనే పుట్టాయి. జుడాయిజం, క్రైస్తవం, ఇస్లాం మతాలు ఆసియా, ఐరోపా, ఆఫ్రికా ఖండాలు కలిసే అరబ్ ప్రాంతంలో ఆవిర్భవించాయి. మూడు మతాలూ అరబ్బు ప్రాంతానికి చెందిన సెమిటిక్ భాషలయిన హెబ్రూ, అరబ్బీ, అరామయికలను పవిత్ర భాషలుగా భావిస్తాయి. భాషా సంస్కృతుల పరంగా ఇవి సెమిటిక్ సంచార జాతులు. ఈ మూడు మతాలకూ ఆదిపురుషుడు ఆదాము, ఆధ్యాత్మిక మూలపురుషుడు ప్రవక్త అబ్రహాం. మూల పురుషుడు ఒకరే కావడంతో వీటిని 'అబ్రహామిక్' మతాలు అంటారు. ఇవి ఏకేశ్వరోపాసన మతాలు. యూదుల 'తోరా', క్రైస్తవుల 'బైబిల్' (ముఖ్యంగా 'పాతనిబంధన'లో), ముస్లింల 'ఖురాన్'లో ఉమ్మడి చారిత్రక ఘట్టాలు అనేకం వుంటాయి. మోజెస్, జీసస్‌లను కూడ తన ప్రవక్తలు (పైగంబరు మూసా, ఈసా)గా భావిస్తుంది. జెరూసలేంలోని 'పశ్చిమగోడ' యూదులకు పుణ్యక్షేత్రం. మరోవైపు, జెరూసలేం క్రైస్తవులకు, ముస్లింలకు కూడ పుణ్యక్షేత్రమే. అయితే వేల సంవత్సరాలుగా యూదులు పాలస్తీనాలో నివసించడంలేదు. యూరప్‌తోపాటు ప్రపంచంలోని అనేక దేశాలకు వాళ్ళు వలస వెళ్ళిపోయారు. దాదాపు రెండు వేల ఏళ్ళుగా పాలస్తీనాలో అరబ్బు జాతే నివాసం ఉంటున్నది. వేల సంవత్సరాలుగా పాలస్తీనా వలస పాలనల్లోనే వున్నది. నాలుగవ శతాబ్దంలో రోమన్ చక్రవర్తి బైజాంటైన్ సామ్రాజ్యాన్ని నెలకొల్పినపుడు పాలస్తీనా అందులో భాగం. 1453లో బైజాంటైన్ సామ్రాజ్యం పతనమై యూరోప్, ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని విశాలమైన భూభాగంలో ఒట్టోమన్ టర్క్స్ సామ్రాజ్యం ఏర్పడింది. ఇది టర్కీ, గ్రీస్, మొదలు సిరియా, లెబనాన్, జోర్డాన్, పాలస్తీనా వరకు విస్తరించింది. ఇస్లాంలో వడ్డీ తీసుకోవడం, వడ్డీ చెల్లించడం రెండూ 'మహాపాపం'. ఇలాంటి నిబంధన ఒకటి క్రైస్తవంలో కూడ వుంది. జుడాయిజంలో వడ్డీ మీద అలాంటి నిషేధం వున్నట్టు లేదు. కొన్ని యూదు కుటుంబాలు వడ్డీ వ్యాపారులుగా మారి యూరప్‌లోనే గాక యూఎస్‌లోనూ ఆర్థికంగా బాగా బలపడ్డాయి. షేక్స్ పియర్ 'మర్చెంట్ ఆఫ్ వెనిస్'లో 'షైలాక్', ఛార్లెస్ డికెన్స్ 'ఆలివర్ ట్విస్ట్'లో 'ఫాగిన్' పాత్రలు యూదుల వడ్డీ వ్యాపారాన్ని చిత్రించాయి. యూదుల నుండి మహామేధావులు, విజ్ఞాన శాస్త్రజ్ఞులు ఎందరో పుట్టుకొచ్చినా వడ్డీ వ్యాపారం కారణంగా ఆ సమాజం మీద యూరప్, యూఎస్‌లలో తీవ్ర వ్యతిరేకత కొనసాగింది. దీనినే 'యాంటీ - సెమిటిజం' అంటారు. ఆస్ట్రియా సెర్బియాల మధ్య 1914 జూలైలో మొదలయిన చిన్న యుద్ధం క్రమంగా మొదటి ప్రపంచ యుద్ధంగా పరిణమించింది. ఫ్రాన్స్, యూకే, రష్యా, యూఎస్, ఇటలీ 'అలైస్ పవర్స్'గా, జర్మనీ, ఆస్ట్రియా-హంగేరి, బల్గేరియా, ఒట్టోమన్ 'సెంట్రల్ పవర్స్'గా రంగంలో దిగాయి. నాలుగేళ్ళు యుద్ధం సాగింది. ఆయుధాలు తదితర యుద్ధ ఖర్చుల కోసం యూకే, యూఎస్‌లు యూదు పెట్టుబడిదారుల నుండి పెద్ద ఎత్తున నిధుల్ని స్వీకరించాయి. కలిసివచ్చిన అవకాశాన్ని యూదులు సద్వినియోగం చేసుకున్నారు. అబ్రహాంకు (నాలుగువేల సంవత్సరాల క్రితం) యహోవా కలలో కనిపించి యూదులకు పాలస్తీనాను ప్రసాదిస్తున్నట్టు చెప్పాడట. 'తోరా'లో ఆ వాక్యం వుందని విస్తృతంగా ప్రచారం సాగించారు. యూదులు పాలస్తీనాను ఆక్రమించుకోవాలనే లక్ష్యంతో థైమ్ వ్యిజ్మన్ (%జఝ్మబఐ జౌవఐబఓజ్మఅ%) జియోనిస్ట్ ఉద్యమాన్ని ఆరంభించారు. జుడాయిజం అంటే మతంబీ జియోనిజం అంటే రాజకీయార్థిక సాంస్కృతిక యుద్ధం. ఇప్పటి భాషలో సులభంగా అర్థం చేసుకోవాలంటే హిందూ%--%హిందూత్వ అనుకోవచ్చు. 'రాజకీయం అంటే రక్తపాతం లేని యుద్ధం. యుద్ధం అంటే రక్తపాతంతో కూడిన రాజకీయం!'. ఆర్థిక సహకారం కోసం అప్పటి బ్రిటన్ ప్రధాని డేవిడ్ లాయడ్ జార్జ్, విదేశాంగ కార్యదర్శి ఆర్థర్ బ్లాఫోర్ ఇద్దరూ జియోనిజం డిమాండ్లకు లొంగిపోయారు. యుద్ధానంతరం 'యూదు ప్రజలకు ఒక దేశాన్ని ఏర్పాటు చేస్తాము' అని వారు ప్రకటించారు. దీనినే 'బ్లాఫోర్ ప్రకటన అంటారు. యుద్ధంలో ఒట్టోమన్ ఎంపైర్, జర్మనీ ఘోరంగా ఓడిపోయాయి. యూకే, యూఎస్, ఫ్రాన్స్ లబ్దిపొందాయి. ఫ్రాన్స్‌లోని సెవ్రెస్-వర్సెయిల్స్‌లో జరిగిన శాంతి ఒప్పందాల్లో పాలస్తీనా మీద యుకేకు ప్రత్యేక అధికారాలు వచ్చాయి. పాలస్తీనాలో స్వయం పరిపాలన ఏర్పాటు చేయాలనే నిబంధన వున్నా దాన్ని బ్రిటన్ పట్టించుకోలేదు. ప్రపంచశాంతి-భద్రతలను పరిరక్షించడానికి 1920లో ఏర్పడిన నానాజాతి సమితి కూడ బ్రిటన్‌ను నియంత్రించలేపోయింది. బ్లాఫోర్ ప్రకటన ప్రభావంతో వివిధ దేశాల నుండి పాలస్తీనాకు యూదుల వలసలు పెరిగాయి. యూదులతో అరబ్బులకు అప్పటికి ఎలాంటి పేచీలేదు. మొదటి దశలో వాళ్ళు సహృదయంతో యూదుల రాకను ఆహ్వానించారు. కానీ, ఒక పథకం ప్రకారం యూదులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో అరబ్బులకు అనుమానం వచ్చి వివాదం మొదలయింది. ఏసుక్రీస్తును శిలువ వేశారని క్రైస్తవుల్లో అనాదిగా యూదుల మీద ఒక కోపం వుంది. యూదు వ్యతిరేకతను జర్మనీలో తన రాజకీయార్థిక నియంతృత్వాన్ని పటిష్టం చేసుకోవడానికి నాజీ హిట్లర్ బాగా వాడుకున్నాడు. యూదుల మీద హిట్లర్ అత్యంత క్రూరమైన నరమేధం సాగించాడు. ఈలోగా రెండో ప్రపంచయుద్ధం ఆరంభమయింది. అప్పటికే అమెరికా ఆర్థిక వ్యవస్థను, మీడియాను శాసించే స్థాయికి చేరుకున్న యూదు పెట్టుబడిదారులు హిట్లర్ నరమేధానికి వ్యతిరేకంగా భారీ ప్రచారాన్ని సాగించారు. ఇందులో అనేక అతిశయోక్తుల్ని కూడ జోడించారు. జియోనిస్టుల ప్రచారానికి రెండు లక్ష్యాలున్నాయి. మొదటిదిబీ యూదుల మీద సానుభూతిని పెంచడం. రెండోదిబీ పాలస్తీనాను యూదులకు స్వాధీనం చేయడం. వాళ్ళు పాలస్తీనాను యూదులకు 'వాగ్దానం చేయబడిన భూమి' గా ప్రచారం మొదలెట్టారు. 'భూమి లేని ప్రజలకు ప్రజలు లేని భూమి' అనే నినాదాన్ని ముందుకు తెచ్చారు. ఇది శుద్ధ అబద్ధపు ప్రచారం. పాలస్తీనాలో ప్రజలు లేకపోలేదుబీ యూదుల నివాసానికి దేశాలూ లేకపోలేదు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడిన ఐక్యరాజ్యసమితి 1947 నవంబరు 29న 181వ తీర్మానం ద్వార బ్రిటీష్ మాండేట్‌గా వున్న పాలస్తీనాను విభజించింది. అప్పటికి పాలస్తీనా విస్తీర్ణం 27 వేల చదరపు కిలోమీటర్లు. అందులో 56 శాతం (15,120 చదరపు కిలోమీటర్లు) ఇజ్రాయిలఖకూ, 43 శాతం (11,610 చదరపు కిలోమీటర్లు) పాలస్తీనాకు కేటాయించారు. మిగిలిన ఒక శాతం (270 చదరపు కిలోమీటర్లు) ప్రాంతాన్ని జెరూసలెంకు కేటాయించి అంతర్జాతీయ ఉమ్మడి స్థలంగా వుంచారు. పాలస్తీనా విభజనే అన్యాయం అనుకుంటే అది అక్కడితో ఆగలేదు. 'ఒంటె- ఎడారిలో గుడారం' కథ పాలస్తీనాలో పునరావృతం అయింది. అనేక తప్పుడు చట్టాలు, విధానాలతో పాలస్తీనా నుండి పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ పథకం ప్రకారం తరిమేయడం మొదలెట్టింది. ఈ రోజు పాలస్తీనాలో 10 శాతం నేల కూడ పాలస్తీనియన్ల ఆధీనంలో లేదు. వాళ్ళు లెబనాన్, జోర్డాన్, సిరియా, ఈజిప్టు దేశాల్లో శరణార్థులుగా వుంటున్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానం రోజు నుండే ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం మొదలయింది. ప్రపంచ పటం మీద మాతృభూమిని కోల్పోయిన సమూహం పాలస్తీనియన్లు. నిలబడడానికి నేల కోసం 75 సంవత్సరాలుగా యుద్ధం చేస్తున్న సమూహం వాళ్ళు.

# నాటి విజ్ఞాన కేంద్రాలు.. నేటి అజ్ఞాన కేంద్రాలుగా..

ప్రభుత్వం అశాస్త్రీయమైన విధానాలు, జీవం లేని విద్య ప్రమాణాలు తో నైపుణ్యం లేని సమాజాన్ని తయారు చేస్తూనే ఉంది. ఉద్యోగాలు లేక కాదు అందుకు తగ్గ పని చేసే వాళ్ళు లేక. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలల్లో దశాబ్ద కాలంగా శ్మశాన ప్రశాంతత నెలకొంది. ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో నియామకాలు మరచి పదిహేను సంవత్సరాలయ్యింది. మెరుగైన జీతాలు లేక ప్రభుత్వ ఉపాధ్యాయులు, జీతాలే లేక ప్రైవేటు ఉపాధ్యాయులు కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఈ సంక్షోభం ఇక్కడితో ఆగదు, అజ్ఞాన సమాజం లో వికృత రూపాలు తో సామాజిక సంక్షోభం రాబోతున్నది. ఇప్పుడైనా ప్రభుత్వ సలహాదారులు, ఉపకులపతులు, విద్యా రంగంలోని నిష్ణాతులు, మేధావులు, ఉపాధ్యాయులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు మంచి జీతాలు ఇచ్చి శాస్త్రీయమైన పర్యవేక్షణ ఏర్పాటు చేసి విలువలు తో కూడిన విద్య ప్రమాణాలు ను తీసుకొని రావాలి. దశాబ్ద కాలంగా ఒక్కటంటే ఒక్క రీసర్చ్ ప్రాజెక్టు రాలేదంటే మన విశ్వవిద్యాలయాల ఘనత వేరే చెప్పనక్కర్లేదు. గతమెంతో ఘనకీర్తి దశాబ్దాల చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయాలు నేడు నిర్మానుష్యంగా ఉన్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఒక్క బోధనా సిబ్బంది పోస్టు భర్తీ చేయకపోగా, ప్రైవేటు విశ్వవిద్యాలయాలు ఇబ్బడి ముబ్బడిగా శాంక్షన్ చేసి విద్య తమ బాధ్యత కాదని చేతులు దులుపుకుంది. శతాబ్దం కిందట వెలసిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో యాభై సంవత్సరాల క్రిందట 52 విభాగాలు ఆరు వందల మంది బోధనా సిబ్బంది ఉండేవారు. ఇప్పుడు కేవలం 24 విభాగాలు పట్టుమని ఎనభై మంది సిబ్బందితో, విభాగాలు ఉన్నాయా అన్న ప్రశ్న తలెత్తుతుంది. ఇక పదిహేను సంవత్సరాల క్రిందట వెలసిన తెలంగాణ విశ్వవిద్యాలయం, పాలమూరు యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, జేఎన్టీయూ, ట్రిపుల్ ఐటీ లో బోధనా సిబ్బందిలేక శ్మశాన ప్రశాంతత నెలకొంది. ఇలాగే మరికొద్ది కాలం గడిస్తే అన్ని విభాగాలు మూసుకోవాల్సిందే. కీలకమైన విభాగాలలో బోధనేతర సిబ్బంది లేరు. పరీక్షల విభాగం, కాలేజీ డెవలప్మెంట్ సెల్, కాన్ఫిడెన్షియల్ పనులు కూడా కాంట్రాక్టు సిబ్బంది చేతుల్లోకి వెళ్ళి చాలా కాలం అయ్యింది. ఏడాదికి ఒకసారి కళాశాలలకు తనిఖీలు చేయాలన్న కనీసం ఎనిమిది వందల మంది అధ్యాపకులు కావాలి. అలాగే సెలక్షన్ కమిటీ తూతూ మంత్రంగా జరపాలన్న ఐదు వందల మంది అధ్యాపకులు కావాలి. ఉన్న అధ్యాపకులు ప్రిన్సిపాల్, రిజిస్ట్రార్, రెక్టార్, డీన్, డైరెక్టర్ అడ్మిషన్స్, అకడమిక్ అడిట్, ప్లానింగ్, రీసర్చ్, ఎవాల్యుయేషన్, కంట్రోల్లర్, అసిస్టెంట్ కంట్రోల్లర్, వైస్ ప్రిన్సిపాల్, వార్డెన్, ప్లేస్మెంట్ ఆఫీసర్, అకడమిక్ స్టాఫ్ కాలేజీ డైరెక్టర్ ఇలా ప్రతి ఒక్కరికి రెండు లేదా మూడు పోస్టులు అదనంగా ఉంటున్నాయి. వీళ్ళు బోధన మరచి చాల రోజులయ్యింది. ఒక్కటంటే ఒక్క రీసర్చ్ గ్రాంటు కు రిపోర్టు రాయడం చేతకాదు. మైనర్, మేజర్, టెక్విప్, స్టార్ట్ అప్ గ్రాంట్లు రావడం లేదు, యూనివర్సిటీ కళాశాలల్లో పరిశోధనలు పడకేసి చాలాకాలమయింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీల భర్తీకి సెంట్రలైజ్డ్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి ఏడాది అయింది. విశ్వవిద్యాలయాల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీని ఈ బోర్డు చేపట్టనుంది. ప్రస్తుతం యూనివర్సిటీలు వేర్వేరుగా ఖాళీలను భర్తీ చేస్తున్నాయి. వేర్వేరుగా కాకుండా అన్ని విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఖాళీలను ఒకే బోర్డు ద్వారా ఒకేసారి భర్తీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నరు కొత్త పద్దతిలో చిక్కులు ఉంటాయని అది యూజీసీ కి విరుద్దంగా ఉన్నట్లు తనకు తోచిందని తక్షణమే విద్యాశాఖ మంత్రి రాజభవన్ కు వచ్చి వివరణ ఇవ్వాలని తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం మెడికల్ యూనివర్సిటీలు కాకుండా 15 విశ్వవిద్యాలయాలున్నాయి. ఈ విశ్వవిద్యాలయాల్లో ఖాళీల భర్తీకి వేర్వేరుగా నోటిఫికేషన్స్ విడుదలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకున్న తర్వాత నియామకాలు చేపడుతున్నాయి విశ్వవిద్యాలయాలు. వేర్వేరుగా రిక్రూట్‌మెంట్స్ చేయడం వల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయి. నిరుద్యోగులు కూడా ప్రతీ యూనివర్సిటీకి అప్లై చేయాల్సి వస్తోంది. ఇలా పలు అంశాలను, సమస్యల్ని పరిశీలించిన తెలంగాణ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో నియామకాలు వేర్వేరుగా కాకుండా ఈ 15 యూనివర్సిటీల్లో ఖాళీల భర్తీ ఒకే బోర్డు ద్వారా జరపాలని భావించింది. అందుకే కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఉంటారు. కన్వీనర్‌గా కళాశాల విద్యా శాఖ కమిషన్ మెంబర్ ఉంటారు. ఆర్థిక శాఖ, విద్యాశాఖ అధికారులు బోర్డు సభ్యులుగా ఉంటారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు విధివిధానాలు ఎలా ఉంటాయన్నదానిపై గైడ్‌లైన్స్ విడుదల కాలేదు. ఈ బోర్డు పనిచేయడానికి అయ్యే ఖర్చుల్ని తెలంగాణ ఉన్నత విద్యామండలి, యూనివర్సిటీలు సమానంగా భరిస్తాయి. ఈ బోర్డు ఏర్పాటు చేసేందుకు యూనివర్సిటీ చట్టాల్లో సవరణలను కూడా ప్రతిపాదించనుంది ప్రభుత్వం. ఏదో ఒక రూపాన ఉద్యోగం దక్కితే చాలని అభ్యర్థులు వేయికళ్లతో ఎదురు చూశారు. రిజర్వేషన్ రోస్టర్ ఎలా పాటిస్తారన్న సందేహం బిసి, ఎస్సి,ఎస్టీ వర్గాల విద్యార్థులు ఆందోళన చెందారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ పరిగణలోకి తీసుకుంటారా లేదా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. లాస్ట్ రోస్టర్ పాయింట్ ఎక్కడ నిలిచింది ఇప్పుడు ఎక్కడ నుండి మొదలవుతుంది అలాగే లోకల్ నాన్ లోకల్ సమస్య రాకుండా చూడాలి. తీవ్ర కాలయాపన చేసి, వాటిపై తమ పార్టీ వారినే కోర్టులో కేసులు వేసి నాన్చే ధోరణి అవలంబిస్తు, నియామకాలపై చిత్తశుద్ధి లేక విశ్వవిద్యాలయాలు శాశ్వితంగా మూసుకోవాల్సిన స్థితికి తీసుకొచ్చారు. ఇక ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల పరిస్థితి ఎలా ఉందంటే ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా మారింది. గత ఐదు ఆరు నెలలు గా జీతాలు లేవు, సక్రమంగా జీతాలు ఇస్తున్న కళాశాలలు అధ్యాపకులకు ముష్టి వేస్తున్నారు. ఎంటెక్ కంప్యూటర్స్ అధ్యాపకుడికి 18000/- . పీహెచ్డీ చేసిన వారికి డెబ్బై వేలు మించి ఇవ్వట్లేదు. ఇలాంటి కళాశాలలకు ఎన్బిఏ, న్యాక్ అక్రిడేషన్ ఏం ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నారు. కోర్ ఇంజినీరింగ్ బ్రాంచీలను సరండర్ చేసి దిక్కుమాలిన కోర్సులు తెచ్చుకుంటున్నారు. ఆ కోర్సులలో చదువు చెప్పే నాథుడే లేడు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఐఓటీ, విఎల్ఎస్ఐ కోర్సులకు అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. అధ్యాపకులకు ఓరియెంటేషన్ లేదు, విశ్వవిద్యాలయాలలో అకడమిక్ స్టాఫ్ కాలేజీలు లేవు. ఏవో కొన్ని విశ్వవిద్యాలయాలు జూమ్ ద్వారానో, గూగుల్ మీట్ ద్వారా నో మొక్కుబడిగా పాఠాలు చెపుతున్నారు. హాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ అవి ప్రాక్టికల్స్ చేయించినప్పుడు వస్తుంది. గత రెండు సంవత్సరాలుగా దిక్కుమాలిన అకడిమిక్ క్యాలండర్ వల్ల అడ్మిషన్స్ యాభై శాతం కాలేదు. సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ చివరికి ఎలెక్ట్రానిక్స్ బ్రాంచీలకు గడ్డుకాలం వచ్చింది. ఇంటర్మీడియట్ ఫలితాలు జూన్ లో ప్రకటించి అక్టోబరులో ఎంసెట్ నిర్వహిస్తే విద్యార్థులును ఇంతవరకు ఖాళీగా ఏ తల్లి తండ్రి ఉంచరు అన్న సంగతి తెలియదా ? తల్లితండ్రులు తమ పిల్లలను దిక్కుమాలిన ప్రైవేటు విశ్వవిద్యాలయంలో లక్షలు కట్టి చేరుస్తున్నారు. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు జీతాలు ఇవ్వక, అధ్యాపకులకు ఉద్యోగ భద్రత లేక, అధ్యాపకులు లేక పిల్లలకు పాఠాలు కాక, విపత్కర పరిస్థితుల్లో పరీక్షలు నిర్వహించలేక, నిర్వహించినా నెలల కొద్దీ ఫలితాలు ప్రకటించక ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో విశ్వవిద్యాలయాల అధికారులు ఉన్నారు. సరియైన విద్యా ప్రణాళిక లేకపోతే భవిష్యత్ అంధకారంగా మారనుంది. ఆరునెలలు జీతాలు ఇవ్వలేని ప్రైవేటు కళాశాల యజమానులను, విశ్వవిద్యాలయం అభివృద్ధి పై ఏమాత్రం శ్రద్ధ చూపని వారిని ఉపకులపతులుగా, రిజిస్ట్రార్, నియంత్రణ మండలి కార్యదర్శులు గా, పాలక మండలి సభ్యులుగా, సలహాదారులుగా నియమిస్తే ఇలాగే ఉంటుంది.

# అందరూ పిల్లలే కదా, అదే నెత్తురూ అవే కన్నీళ్లూ!

యువల్ నోవహ్ హరారీ అనే ప్రసిద్ధ రచయిత ఇట్లా అంటున్నాడు: ఈ గాజా యుద్ధం ముగిసేదాకా మానవత్వాన్ని కాపాడుకోవాలి, ఇజ్రాయిలీలలో అధికసంఖ్యాకులు ఇప్పుడు పాలస్తీనియన్లల స్థితికి సానుభూతి చూపించగలిగే మానసిక బలంతో లేరు. సొంత వేదనతోనే వారి మనస్సంతా నిండిపోయింది, ఇంకొకరి నెప్పి గురించి ఆలోచించగలిగే స్థితే లేదు. పాలస్తీనీయులూ అంతే, వారి బాధతోనే వారికి సరిపోతోంది, ఇతరుల సంగతి ఎక్కడ చూస్తారు? ఈ పరిస్థితికి బయట ఉన్నవారు, ఈ భీకర వాస్తవికతలోని ఒకపార్శ్వాన్ని యథాలాపంగా చూడడం కాకుండా, అందరు బాధితులతో సహానుభూతి చెందాలి, శాంతి కోసం చోటు మిగల్చడానికి సహాయపడాలి. ఈ శాంతి స్థలాన్ని వేం ఇప్పుడు నిర్వహించలేం. మీకు అప్పగిస్తున్నాం, ఈ గాయాలన్నీ మానిపోవడం మొదలయ్యాక, ఇజ్రాయిలీలు, పాలస్తీనియన్లు ఆ స్థలంలో జీవించడం మొదలుపెడతారు. చాలా ఉదాత్తంగానూ, మానవత్వపు సంవేదనలతోనూ చెబుతున్నట్టు ఉన్నాయి ఆ మాటలు! "సేపియన్స్" దగ్గర నుంచి "అన్ స్టాపబుల్ అజ్" దాకా అనేక పుస్తకాలలో మానవుల పరిణామాన్ని, మానవుల ఘనవిజయాలను ఎంతో ఆసక్తికరంగా రాసి ప్రసిద్ధి పొందిన ఈ యూదు రచయిత, మనోభావాలలో రాజకీయ స్పందనలలో మాత్రం సగటు యూదు మేధను దాటలేకపోయారు. 'గాయాలన్నీ మానిపోవడం' అంటే, గాజా ఆసాంతం నేలమట్టం అయిపోయి, చావగా మిగిలిన జనమంతా గుడారాల కింద జీవించే స్థితి రావడమన్న మాట! సమస్య అంతా అక్టోబర్ 7 నాడు హమాస్ చేసిన దాడులతోనే మొదలయిందని




హరారీ కూడా అనుకుంటున్నారు, చెబుతున్నారు. హమాస్ మీద యుద్ధంలో ఇజ్రాయిల్ తన భూభాగాన్ని, ప్రజలను రక్షించుకోవలసిన కర్తవ్యం ఉన్నదని నమ్ముతున్నారు. హమాస్ లేని వెస్ట్ బ్యాంక్‌లో కూడా శాంతి లేదని, ఇజ్రాయిల్ సైనికుల హింసకు పాలస్తీనా పిల్లలు బలి అవుతూనే ఉన్నారని ఆయన హాయిగా విస్మరించారు. శాంతియుత సహజీవనానికి అవకాశం లేకుండా ఆక్రమణాధిపత్యానికి కారకులెవరో చూడడం ఆయనకు ఇష్టం ఉండదు. అయితే, కర్తవ్యనిర్వహణ చేయడంతో పాటు మానవత్వాన్ని కూడా ఇజ్రాయిల్ నిలబెట్టాలని, హమాస్‌కు పాలస్తీనియన్లకు తేడా చూడాలని ఆయన హితవు చెబుతున్నారు. ఇజ్రాయిల్ అట్లా చూడడం లేదని, చూడబోదని కూడా ఆయనకు తెలుసు. యుద్ధాంతాన హమాస్ పూర్తిగా నిరాయుధమై గాజా పట్టీ, నిస్సైనికం అవుతుందని, అప్పుడు గాజా సరిహద్దుకు ఈ ఒడ్డున ఇజ్రాయిలీలు, ఆ ఒడ్డున పాలస్తీనియన్లు సుఖశాంతులతో వర్ధిల్లుతారని హరారీ ఆశపడుతున్నారు, ఆశ పెడుతున్నారు కూడా. మంచి కాలం ముందు ఉందని, అప్పటిదాకా చంపుకోనివ్వమని అడుగుతున్నారు! 'టైమ్' పత్రికలో హరారీ రాసిన వ్యాసం, సుమారు ఇరవైరోజులుగా పాలస్తీనా, ఇజ్రాయిల్ హింసల నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న కథనాల స్వభావాన్ని ప్రతిఫలిస్తున్నది. కొనసాగనున్న తీవ్ర మారణకాండకు రకరకాల సమర్థనలను రూపొందే క్రమాన్ని తెలియజేస్తున్నది. అక్టోబర్ 7 నాడు, అనేక మార్గాలలో సరిహద్దులను దాటుకుని ఇజ్రాయిలీ గ్రామాలపై, పట్టణాలపై మెరుపుదాడి చేసి, అడ్డం వచ్చినవారిని హతమార్చి, అనేకమందిని బందీలుగా తీసుకుని హమాస్ భీతావహం సృష్టించింది. దాడి జరిగిన తరువాత మిగిలిన దృశ్యాలు హృదయవిదారకంగా ఉన్నాయి. పిల్లల మీద, వృద్ధుల మీద జరిగిన మారణకాండ క్షమార్హం కానిది. పసిపిల్లలను కూర్చోబెట్టి నడిపించే క్రిబ్స్ మీద, ఆటబొమ్మల మీద అంటిన నెత్తుటి మరకలు మనసులను కలచివేశాయి. ఎవరు మాత్రం నిస్సహాయుల మీద దాడిని హర్షించగలరు? ఇజ్రాయిల్ సమాజం తీవ్రమయిన దిగ్భ్రాంతికి, వేదనకు గురికావడం సహజం. కోపంతో ఆవేశంతో ఊగిపోవడమూ సహజమే. ఏ ఫలితాలను, ప్రయోజనాలను ఆశించి హమాస్ ఆ దాడులకు పాల్పడిందో, వాటిని నెరవేర్చుకుందో, లేక, పాలస్తీనా ప్రజానీకానికి తీరని అపకారం చేసిందో భవిష్యత్తు చెబుతుంది. ఈ చర్యలకు హమాస్ ఒక సంస్థగా బాధ్యత వహించవలసి ఉంటుంది. ఏ ఘోరాన్నీ మరో ఘోరంతో పోల్చి ఎక్కువ చేయడం, తక్కువ చేయడం సరికాదు కానీ, ఇజ్రాయిల్ ఎదుర్కొన్న హింస ఆ సమాజానికి అరుదైనదే. హిట్లర్ చేతిలో అనుభవించిన 'హోలోకాస్ట్' తరువాత ఇంత పెద్ద సంఖ్యలో యూదులకు ప్రాణనష్టం జరగడం ఇదే! అన్ని రకాలుగా సురక్షితంగా ఉండే భద్రజీవులు, బలవంతులు ఒక ప్రత్యేక సందర్భంలో బాధితులయినప్పుడు, ఆ బాధ జగత్ప్రళయంగా కనిపిస్తుంది..పాలస్తీనా అనుభవంలో మాత్రం ఈ హింస అనుదిన వాస్తవం. మంగళవారం నాడు గాజామీద జరిగిన దాడులలో కూడా 700 మంది చనిపోయారు. అందులోనూ పసిపిల్లలు ఎందరో ఉన్నారు. వెస్ట్ బ్యాంక్‌లో సగటున వారానికి ఒకరు చొప్పున పాలస్తీనా పిల్లలు ఇజ్రాయిలీ భద్రతాదళాల చేతిలో చనిపోతూనే ఉన్నారు. 2008 నుంచి 2020 దాకా ఎందరు పాలస్తీనియన్లు పోరాటంలో చనిపోయారో, గత ఇరవై రోజుల్లో గాజా పట్టణంలో అందరు చనిపోయారు. గాజాభవనాల శిథిలాల కిందట ఇంకా రెండువేల మంది ఉన్నారు. అందులో పసిపిల్లలు ఎందరో? 1400 మందిని హతమార్చిన దుర్మార్గం కలిగించే ఆక్రోశం, ఈ ఆరువేల మంది విషయంలో ఎందుకు కలగదు? పౌరుల హత్య ఉగ్రవాదమైనప్పుడు, ఒక్కరినే ఉగ్రవాదులనడం ఎందుకు? ఆత్మరక్షణహక్కు ఇజ్రాయిల్‌కు ఉన్నప్పుడు, తమ దేశంలో తాము పరాయిలైపోయి, ఆక్రమణదారుల చేతిలో అణగారిపోతున్న పాలస్తీనియన్లకు ప్రతిఘటించేహక్కు ఉండదా? వీర యూదువాదుల సంగతి సరే. పాలస్తీనా ఒక అణగారిన మైనారిటీగా దేశంలో ఒక మూలన పడి ఉండాలి తప్ప రెండు రాజ్యాలను వాళ్లు ఒప్పుకోరు. ఇక ఇజ్రాయిల్‌నే గుర్తించము పొమ్మనే హమాస్‌ను వాళ్లు అంగీకరించే ప్రశ్నే ఉండదు.

## అసమానతలు లేని అభివృద్ధికోసం జరిగే బస్సుజాతాను జయప్రదం చేయండి: సిపిఎం.జిల్లాకార్యదర్శి జి.చంద్ర శేఖర్



ప్రజాపాలన ప్రతినిధి మైదుకూరు :అసమానతలులేనిఅభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఎంఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగానిర్వహిస్తున్న ప్రజారక్షణ బెరీ బస్సుజాతాను బహిరంగసభలను జయప్రదంచేయాలని సిపిఎంజిల్లా కార్యదర్శి జి.చంద్ర శేఖర్ పిలుపునిచ్చారు,శుక్రవారం మైదుకూరులోని సుందరయ్య నగర్ నందు సిపిఎం మైదుకూరు మండల కార్యదర్శి షరీఫ్ అధ్యక్షతన సమావేశంజరిగింది,ఇసందదర్భంగ వారు మాట్లాడుతూ.. అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 3బస్సు జాతలనునిర్వహిస్తుందని,అందులోబాగంగా 30వ తేదీకర్నూల్ జిల్లా నుండి బయలు దేరినబస్సు జాత 31వతేదీసాయంత్రం మైదుకూరు, 1వ తేదీ,ఉదయంబద్వేల్, మధ్యాహ్నం కడప,చేరుకుంటుందని ఈ సందర్భంగా నిర్వహించే బహిరంగ సభలను జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు,దేశంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కలవరపరుస్తున్నాయని ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించవలసిన కాలం వచ్చింది, భాగస్వాములు కావాలనికోరారు, రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్లు పూర్తి కావస్తుంది ప్రత్యేక హెూదా పోలవరం ప్రాజెక్ట్ కడప ఉక్కు ఫ్యాక్టరీ లాంటి విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదు, రాష్ట్ర ప్రజలను నిలువుగా మోసం చేసిన బిజెపి అంతటితో ఆగకుండా రాష్ట్ర పారిశ్రామక అభివృద్ధికి గుండెకాయ లాంటిది విశాఖ ఉక్కును తెగ నమ్మడానికి తయారైంది, కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ను తెచ్చింది, విద్య వైద్యం ప్రైవేటుకరించడం వల్ల సామాన్య మదర్ తరగతి ప్రజానీకానికి భారంగా మారాయి, ప్రభుత్వ రంగాన్ని ప్రజల ఆస్తులని ఆదాని అంబానీ దోచిపెడుతుంది, విద్యుత్ మీటర్ పేర్లతో మోటర్లకు మీటర్లు పేర్లతో ఆస్తి పన్ను నుంచి చెత్త పన్ను వరకు అనేక భారాలు మోపుతుంది, ప్రభుత్వ విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి, అలాగే రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మించాలని పూర్తి చేయడం చేతకాక వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు జపం చేస్తుంది, అంగన్వాడిలకు, ఆశాలకు, కాంట్రాక్ట్, ఔట్స్ సోర్సింగ్ ఉద్యోగులకు చేసిన వాగ్దానాన్ని గాలికి ఎగిరిపోయాయి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను రాష్ట్రాన్ని పూర్తిగా గాలి వదిలేస్తాయి, ప్రమాదంలో పడిన మన రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాలని సామాన్య ప్రజలకు నిజమైన ఊరట లభించాలని ప్రజలే ఐక్యంగా కదలాలి, అప్పుడే మన హక్కులను కాపాడుకోగలం గతంలో చేసిన ఉద్యమాల ఫలితంగా అనేక ఫలితాలు సాధించారు ఇప్పుడు మళ్లీ అటువంటి మరో మహెూద్యమం కోసం సిపిఐ (ఎం) ప్రజారక్షణ బేరి జాతనుబహిరంగ సభలను జయప్రదం చేయాలని తెలియజేశారు, ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్,జిల్లా కమిటీ సభ్యులు.వి.అన్వేష్, సత్యం బి.మఠం మండల కార్యదర్శి గోవింద్,కాజీపేట సీనియర్ నాయకులు, వెంకటసుబ్బయ్య. గురయ్య,రాహుల్, లక్షుమయ్య, బాలరాజు, సుధాకర్,జహ,రాజ,పోలయ్య,తామస్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు,

## చైతన్య భారతి డిగ్రీ కళాశాల విద్యార్థినికి కాంస్య పతకం



చీరాల, అక్టోబర్ 27, ప్రజాపాలన : విద్యలోనే కాదు అన్ని రంగాలలో రాణిస్తామని, చీరాల చైతన్య భారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు నిరూపించుకుంటున్నారు. విద్యా, క్రీడ, సాంస్కృతిక తదితర అన్ని రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో ప్రతిభ చూపుతూ, కళాశాల కీర్తి పతాకాన్ని ఎగరవేస్తున్నారు. ఈ విజయాల పరంపరలో భాగంగా, చీరాల చైతన్యభారతి డిగ్రీ కాలేజిలో, బిఎస్సి ప్రథమ సంవత్సరం చదువుతు న్న పాలవలస మహాలక్ష్మి, దక్షిణాది ప్రాంతీయ అథ్లెటిక్స్‌లో (సౌత్ జోన్, ఇండియా) 4/400 రిలే పోటీలలో, విశేష ప్రతిభ కనబరిచి, జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించి, కళాశాల కీర్తి పతాకాన్ని మరోసారి ఎగరవేసింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, ఈ నెల 15,16,17 తేదీలలో, తెలంగాణ రాష్ట్రం, వరంగల్ జిల్లా, హన్మకొండలో నిర్వహించిన ఈ పోటీలలో, కళాశాల విద్యార్థిని పాలవలస మహాల క్ష్మికి కాంస్యపతకం లభించినందుకు, కళాశాలయాజమాన్యం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభి నందన సభలో, కళాశాల యాజమాన్యం విద్యార్థినిని సత్కరించింది. చిన్నప్పటినుండి ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలి యచేసారు. సరియైన ట్రాక్ చీరాలలో అందుబాటులో లేనప్పటికీ, పట్టుదలతో కష్టపడి, కాంస్య పతకం సాధించిన మహాలక్ష్మి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విద్యా సంవత్సరం సౌత్ జోన్, ఇండియాస్థాయిలో నిర్వహించిన 4/400 రిలే పోటీల లో, కాంస్య పతకం రావడం చాలా సంతోషకరమని, కేవలం చదువే కాకుండా, అన్నిరంగాలలో విద్యార్థులను, మా కాలేజి ప్రోత్సహించడం జరుగుతుందని, కళాశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో యాజమాన్యం రాంబాబు, సురేష్, ఉస్మాన్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం జగనన్న ఆరోగ్య సురక్ష




చీరాల, అక్టోబర్ 27, ప్రజాపాలన : ప్రజాసంక్షేమమే లక్ష్యంగా, వారి శ్రేయస్సే ధ్యేయంగా, సంక్షేమపాలనకు కేరాఫ్ అడ్రస్‌గా, వైసిపి ప్రభు త్వం నిలిచిందని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాల పాపరాజు తోట పీహెచ్ సి పరిధిలోని, బోస్ నగర్ సచివా లయ పరిధిలో, జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట ముఖ్యమంత్రి జగన్ అందించిన వరమని, అత్యద్భుతమైన సంక్షేమ పథకమన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ కట్టా గంగ య్య, మునిసిపల్ డి.ఇ.ఏసయ్య, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి ఇన్చార్జి వెంకటేష్ త్వరగా కోలుకోవాలని మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు



వేటపాలెం, అక్టోబర్ 27, ప్రజాపాలన : రోడ్డు ప్రమాదంలో గాయాల పాలై, చికిత్స పొందుతున్న వైఎస్ఆర్సిపి చీరాల ఇన్చార్జి కరణం వెంక టేష్ బాబు త్వరగా కోలుకోవాలని, వైఎస్సార్ సిపి వేటపాలెం మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు వేటపాలెం పెద్ద మసీదులో ప్రత్యేక ప్రార్ధ నలు చేశారు. ప్రజా సేవ చేసేందుకు, పార్టీ కార్యక్రమాలలో మళ్ళీ చురుకుగా పాల్గొనేలా, వైసిపి ఇంచార్జి ఆరోగ్యపరిస్థితి మెరుగుపడేలా ఆశీ ర్వదించమని,ప్రత్యేక ప్రార్ధనలు చేయించారు. ప్రత్యేక ప్రార్ధనలలో వేటపాలెం మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఖాదర్, సాలెహ, బాజీవ లి, జానీ, అలిమ్, మసీదు ఫేస్వామ్, మసీదు పెద్దలు పాల్గొన్నారు.

## ఆదేశిక సూత్రాల అమలే ఆబాద్ పార్టీ లక్ష్యం: పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు హాసన్ షేక్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను తప్పక అమలు చేయాలనే ధృడ సంకల్పంతో పుట్టిన పార్టీ నే ఆబాద్ పార్టీ అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు హాసన్ షేక్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పార్టీ ఆవిర్భావ మహెూత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రొఫెసర్ గోవింద్ రాజన్,కొసరాజు శివ కోటి రామ్, బైరి రాణి, దినకర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలచేత, ప్రజలకొరకు ప్రజలచే పాలింపబడే ప్రభుత్వం రావాలనే ఆశయంతో,కుల, మత, వర్గ, ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతు రాజకీయంగా లబ్ది పొందాలనే పార్టీలకు వ్యతిరేకంగా ఆబాద్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఆర్థిక, సామాజిక అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్య, వైద్యం, న్యాయం అనేవి పూర్తిగా ప్రభుత్వాధీనంలో ఉండే విధంగా చర్యలు తీసుకునేందుకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.

## వైద్యులు సమయపాలన పాటించాలి: జిల్లా వైద్యాధకారి మనోహర్



మేడిపల్లి, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్, కాప్రా సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న బస్తీ దావఖానలో వైద్యులు సమయపాలన పాటించడం లేదని సమాచారం తెలియడంతో బస్తీ దావఖాన వైద్యులకు మేడ్చల్ జిల్లా వైద్యాధకారి, ఎల్బీనగర్ జోన్ జిహెచ్ఎంసి డాక్టర్ మనోహర్ ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ వైద్యులందరూ సమయ పాలన పాటించాలని సూచించారు. అందరూ నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం అధిగమించాలని తెలంగాణ డయాగ్నస్టిక్స్ లో అందుబాటులో ఉన్నా అన్ని పరీక్షలు చేయాలని ఏ పేషంట్ ను అందుబాటులో ఉన్న పరీక్షలు చేయకుండా వెనుకకు పంపి వేయవద్దని తగిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఏమైన అవసరమైన మందులను ముందుగానే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నుండీ తెచ్చుకొని సిద్దంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఇక మీదట ఎలాంటి ఆరోపణలు ఏ డాక్టరు పై వచ్చినా వారిపై పరిపాలన పరమైన చర్యలు చేపడుతమని అన్నారు. అలాగే ఏ బస్తీ దావాఖానలో పరిసరాలు శుభ్రంగా లేక పోయినా ఏమైనా మరమ్మతులు అవసరం ఉన్నా పై అధికారులకు సమాచారం అందించాలని వైద్యులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాప్రా మరియు ఉప్పల్ పరిధిలోని బస్తి దవఖాన వైద్యులు పాల్గొన్నారు.

## పేదంటి విద్యా కుసుమాలకు విదేశీ విద్య అందించిన ఘనత చంద్రబాబుదే



పర్చూరు, అక్టోబర్ 27, ప్రజాపాలన : రాష్ట్రంలోని పేదింటి విద్యా కుసుమాలకు, ఒక్క రూపాయి ఖర్చు లేకుండా, విదేశీ విద్యను అభ్యసిం చే అరుదైన అవకాశాన్ని, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించారని, ప్రస్తుత వైకాపా పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలను ధ్వంసం చేశారని,తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్రంగా ధ్వజ మెత్తారు. చంద్ర బాబునాయుడుపై, సీఎం జగన్ అక్రమ కేసులు బనాయించేందుకు, చూపిన శ్రద్ధలో కొంచెమైనా నవ్యాంధ్ర అభ్యున్నతిపై దృష్టి పెట్టాల్సిందని హితవు పలికారు. కారంచేడు మండలం, కొడవలివారి పాలెంలో, మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో భాగంగా, పాదయాత్రని ప్రారం భించారు. తొలుత తెదేపా మహిళలు, పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలకగా, గ్రామంలోని రామాలయంలో ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ, బిసి, ఎస్సీ కాలనీతో పాటు,అన్ని వీధులు పర్యటించారు. మహిళలు,వృద్ధులు, పేదలను కలసి, ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వారితో మాట్లాడారు. తెదేపా హయాంలో ఎస్సీల అభ్యున్నతి కోసం, ప్రత్యేకంగా అమలు చేసిన 28 పథకాలను, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని ఏలూరి వ్యాఖ్యానించారు. కొడవలివారిపాలెంను సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. ఇప్పటికే అంతర్గత రోడ్లను సీసీలుగా అభివృద్ధి చేశామని, మురుగు నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరిచేందుకు, అధికారం లోకి రాగానే కాలువల నిర్మాణాలు చేపడతామని, ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలోని అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు నిర్మిస్తామని భరోసా ఇచ్చారు. కొన్ని కుటుంబాల వారు, ఒకే ఇంట్లో నివాసం ఉండటం, తీవ్రంగా ఇబ్బంది పడటం ఎంతో బాధిస్తుందని, ప్రస్తుత పాలకులు, అధి కారులు పట్టనట్లు వ్యవహరించడం కడు శోచనీయమన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ని రాజకీయంగా ఎదుర్కోలేకే, అక్రమంగా జరగని అవినీతిని అంటగట్టి, కక్షపూరితంగా కేసులు పెట్టడాన్ని ఉపేక్షించమని, వైకాపా నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఏలూరి హెచ్చరించారు. చంద్రబాబుని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు, గ్రామాల్లోని తెదేపా శ్రేణులు సంఘటితంగా కృషి చేసి, పార్టీ ప్రతిష్టతకు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి పర్యటించి, స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాబు అక్రమ అరెస్ట్ పై ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. తెదేపా అధికారంలోకి వస్తే, అమలు చేసే భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోను అందరికీ వివరించారు. ఈ యాత్రలో అనునిత్యం మహిళలు ఏలూరి వెంట, పాదయా త్ర చేపట్టడం ప్రత్యేకతను సంతరించుకుంది. మహిళలు అడుగడుగునా హారతులిచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, తెదేపా మండల అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీహరి, నాయుడు హనుమంతరావు, షేక్ షంషుద్దీన్, పొద వీ రయ్య, టీడీపీ ముఖ్యనేతలు కొసరాజు సురేంద్రబాబు, కొడాలి శ్రీనివాసరావు, పూర్ణయ్య, సుబ్బారావు తదితరులు,పెద్ద సంఖ్యలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



















## అవగాహన లేని మంత్రులు ఉండడం దురదృష్టకరం - టిడిపి నాయకుడు వెనిగండ్ల




గుడివాడ : రాష్ట్రంలో ప్రభుత్వం ఉందలేదనే సందేహం ప్రతి ఒక్కరికి కల్గుతుందని, ప్రతిపక్ష నాయకులను విమర్శించటానికి, మంత్రిగా ఉన్నా వారి శాఖలపై కనీసం అవగాహన లేని మంత్రులు మన రాష్ట్రంలో ఉండడం దురదృష్టకరమాని టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక సత్యనారాయణపురంలోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌తో కలసి వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో వర్షాకాలంలో చిన్న పాటి వర్షానికి పొలాలు మునిపోయాన్నారు. నేడు సాగునీరు అందక వరిపొలాలు ఎండిపోతున్నాయన్నారు. రాష్ట్రంలో ఏది జరిగిన తనదైన బుతులతో మాట్లాడే కొడాలి నాని నియోజవర్గం గుర్చి మాట్లాడితే బాగుటుందన్నారు. రాష్ట్రంలో జనసేన,టీడిపి కలసి వైసీపి అవినీతి పాలనను అంతమొందించేందుకు పనిచేస్తాయన్నారు. కొడాలి నాని మాటలను గుడివాడ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎన్నికల సమీపించడం వల్లే కొడాలి నాని ప్రజలను మభ్యపెట్టటానికే ఫ్లైఓవర్ డ్రామా ఆడుతున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో సైకోపాలన అంతం చేసేందుకు ప్రజలంతా ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ మొదటికి వస్తుంది.. ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో సీఎం కేసీఆర్



ఖమ్మం మధిర అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలం జలచెరువు గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. ఈ జెండా పిడికెడు మందితో 24 ఏళ్ల క్రితం ఎత్తాము 15 ఏళ్ల పోరాటంతో తెలంగాణ ఉప్పెనై కదిలింది కాంగ్రెస్ దోకా చేసింది కేసీఆర్ శవ యాత్ర జరిగిన భయ పడకుండా ఆమరణ దీక్ష చేశాను అని ఆయన తెలిపారు. పాలేరు ప్రజలకే తెలంగాణ రావడం వల్ల జరిగిన ప్రయోజనం మీకు తెలుసు.బీఆర్ఎస్ రాక ముందు ఎన్నో ప్రభుత్వాలు పని చేశాయి.. కానీ, పాలేరు ప్రజలను పట్టించుకోలేదు.. పాలేరులో బీఆర్ఎస్ వచ్చాకనే బ్రతుకులు మారాయి.. ఎండాకాలంలో కూడా చెరువులకు నీళ్లు.. ఎవ్వరూ వల్ల పాలేరుకు న్యాయం జరిగిందో తెలుసు.. నరం లేని కొన్ని నాలుకలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయని సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చేతకాని పథకాలుపెట్టి విఫలమైన బి ఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పై నిందలు మోపుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు: సురం శెట్టి కిశోర్



మధిర అక్టోబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు సమావేశంలో మాట్లాడుతూ చేతకాని పథకాలు పెట్టి విఫలమైన బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పెట్టి తర్వాత ప్రజల్లో అయోమయం తీసుకొచ్చి ఏది నెరవేర్చకుండా ఇబ్బంది పెడుతూ మేము చేసామని గొప్పలు చెప్పటమే కానీఎక్కడ ఏమి జరగలేదురైతుబంధు, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, గృహలక్ష్మి వంటి పథకాలు అమలు చేయడం చేతకాక కాంగ్రెస్ పార్టీపై నిందలు వేసి దిష్టిబొమ్మలు దహనం చేయటం బిఆర్ఎస్ పార్టీ కుట్ర రాజకీయాలకు తెరలేపిందని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లిఅని తెలిపారు రాష్ట్రంలో అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీ విజయ పదంలో దూసుకుపోతుందని అధికారం చేపడుతుందని చెబుతున్న తరుణంలో మతిభ్రమించిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తున్నారు అన్నారు.. ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి హడావుడిగా బీసీ బందు, మైనార్టీ బందు, దళిత బంధు, గృహ లక్ష్మీ పథకాలు మంజూరు చేసినప్పుడు మీకు తెలియదా ఎన్నికల కోడ్ ఉన్నపుడు అమలు కావని, 30% రైతులకు రైతుబంధు ఇచ్చి మిగతా 80 శాతం మందికి రైతు బంద్ ఆపడంలో అర్థం ఏమిటి? మీకు చేతనైతే ఎన్నికల కోడ్లో కూడా ఇవ్వండి.. ఇవ్వడం చేతకాక ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకను తట్టుకోలేక ఏమీ చేయని దిక్కు తోచని స్థితిలో కాంగ్రెస్ పార్టీపై నిందలు మోపుతూ దిష్టిబొమ్మ దహనాన కార్యక్రమాలు చేయటం పిరికిపంద చర్యగా ఉంది అని అభివర్ణించారువచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని.. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే రైతు బంధు పథకం అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చావా వేణు, మండల చిలువేరు బుచ్చిరామయ్య, షేక్ జహంగీర్, బిత్రా ఉద్దండయ్య, కాంగ్రెస్ నాయకులు గొర్రె మచ్చు విజయరావు, చావా శ్రీనివాసరావు, మొదలవారు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంధాలయ సర్వ సభ్య సమావేశం



మచిలీపట్నం అక్టోబర్ 27 ప్రజాపాలన :జిల్లాలో పలు గ్రంధాలయ శాఖల భవనాల మరమ్మతులకు, ఇతర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కోరుతూ పరిపాలన ఆమోదం కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుటకు జిల్లా గ్రంధాలయ సంస్థ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. శుక్రవారం ఉదయం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ అధ్యక్షతన నగరంలోని వారి చాంబర్లో సంస్థ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలోని విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంధాలయ భవన మరమ్మతుల కోసం 31 లక్ష రూపాయలను మంజూరు కోరుతూ పరిపాలన ఆమోదం కోసం పౌర గ్రంధాలయ శాఖ సంచాలకుల వారికి ప్రతిపాదనలు పంపుటకు సమావేశం తీర్మానించింది. అలాగే గుడివాడ ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయ పాత భవనమును కూల్చి నూతన భవన నిర్మాణానికి 1.85 లక్షల రూపాయలను పరిపాలన ఆమోదం కోసం ప్రతిపాదనలను పంపుటకు సమావేశం తీర్మానించింది. జగ్గయ్యపేట, తిరువూరు శాఖ గ్రంధాలయాలు, మచిలీపట్నం జిల్లా కేంద్రంలో ఉన్న విద్యుత్ జనరేటర్ల మరమ్మతుల కోసం 26 వేల రూపాయలు నిధులు మంజూరు కోరుతూ పరిపాలన ఆమోదం కొరకు ప్రతిపాదనలు పంపుటకు సమావేశం తీర్మానించింది ఉంగుటూరు మండలం మానికొండ, పెనుగంచిప్రోలు మండలం కంభంపాడు శాఖ గ్రంధాలయాల్లో నూతన విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటు కోసం నిధులు మంజూరు కోరుతూ ప్రతిపాదనలను పంపుటకు సమావేశం తీర్మానించింది. పెడన ద్వితీయ శ్రేణి శాఖ గ్రంధాలయం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన విద్యుత్ పరికరాల స్థానంలో కొత్తవి కొనుగోలుకు నిధులు మంజూరు కోసం ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపుటకు సమావేశం తీర్మానించిందిరాజేంద్రనగర్ పెనుగొలను శాఖ గ్రంధాలయంలో మంచినీటి పంపు ఏర్పాటుకు, అవనిగడ్డ ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయంలో ఏసి మరమ్మతులు చేయుటకు అయ్యే ఖర్చు కోసం నిధులు మంజూరు చేయుటకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుటకు సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో వయోజన విద్య ఉపసంచాలకులు హాజీబేగ్, ఉప విద్యాధికారి యు బి సుబ్బారావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యమ్.వెంకటేశ్వర ప్రసాద్, డిపిఓ ఏవో పి. రవికుమార్, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి. రవికుమార్ పాల్గొన్నారు

## జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు





కంచికచర్ల అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏ ర్పాటు చేసిన మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగ న్ మోహన్ రావు జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు పాల్గొని ప్ర జల వినతులను స్వీకరించారు అనంతరం బదిలీపై వెళున్న ఆర్డీవో రవీంద్రరావు ను కలెక్టర్ ఢిల్లీ రావు, ఎమ్మెల్యే డాక్టర్ జగన్ మోహన్ రావులు శాలువాతో సత్కరించి, అభినందించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్న ఆలోచనలతో పనిచేస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకు 1902 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుచేసి జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని కూడా రూపొందించి జిల్లా స్థాయి, మండల స్థాయిలో కూడా అ మలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చే స్తున్న రైతు భరోసా, విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి, కల్యాణమస్తు, షాదీతోఫా తదితర సంక్షేమ పథ కాలకు సంబంధించి ప్రజలకు ఏవైనా వ్యక్తిగత స్థాయి లో సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి విన్నవించుకోవచ్చుని.. అలాగే భూముల మ్యూటేషన్స్, పట్టాదారు పాసుపుస్తకాలు, రేషన్‌కార్డులు, పెన్షన్ కానుక, ఆరోగ్యశ్రీ సేవలు వంటివి పొందాలనుకునే వా రు కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వినతులు సమర్పించుకోవడానికి రూపకల్పన చేశారన్నా రు. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యక్ష పర్యవే క్షణ ఉంటుందన్నారు జగనన్నకు చెబుదాం కార్యక్ర మాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నామని కలె క్టర్ ఢిల్లీ రావు చెప్పారు. ప్రభుత్వ అధికారుల పనితీ రు బాగుంటేనే పాలన కూడా సంతృప్త స్థాయిలో సా గుతుందనే ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెడతామన్నా రు. సమస్యలను మరింత సమర్థవంతంగా పరిష్కరి స్తూ అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియో గం చేసుకునేలా చూస్తామన్నారు. గ్రామ, వార్డు సచి వాలయాలు, మండల, డివిజన్, జిల్లా స్థాయి వరకు కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చ ర్యలు తీసుకుంటామన్నారు. వినతులను పారదర్శ కంగా, నాణ్యంగా పరిష్కరిస్తామని చెప్పారుఈ కా ర్య క్రమంలో ఆర్డీవో రవీంద్ర రావు, ఎంపీడీవో, ఎమ్మా ర్వో, పంచాయతీ సెక్రటరీ, జడ్పిటిసి, ఉప సర్పంచ్, వైస్ ఎంపీపీ, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు

## గుడివాడ గడ్డపై రావి గెలుపుకు ప్రతి కర్యకర్త సైనికుడిలాగ పనిచేయాలి - టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల



గుడివాడ : రాష్ట్రంలో సైకో పాలన పోయి చంద్రన్న, రావిల గెలుపు కోసం ప్రతి టిడిపి కార్యకర్త సైనికుడిలాగ పనిచేయాలని టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రావి అదేశాల మేరకు గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కొనరాజు బాపయ్యచౌదరితో కలసి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు 9,10 క్లస్టర్‌లో బాబు షూరిటి, భవిష్యత్ గ్యారెంటీ ట్రైనింగ్ ప్రోగ్రామ్, బూత్ కన్వీనర్‌లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో రావి గెలపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చంద్రబాబు నాయుడు మీద జరుగుతున్న అక్రమ కేసులు, భువనమ్మ ప్రారంభించిన నిజం గెలవాలి అనే కార్యక్రమం, లోకేష్ పున ప్రారంభించనున్న యువగళం కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, గుడివాడలో రావి వెంకటేశ్వరావును గెలిపించే విధంగా సమన్వయంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు పాల్గొన్నారు.



## అష్టలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకం

గుడివాడ : రూరల్ మండలంలోని చిన్న ఎరుకపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిసిన సందర్భంగా శుక్రవారం అమ్మవారికి పంచామృతాభిషేకం సహస్రనామార్చన నిర్వహించి భక్తులకు తీర్థం ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పద్మనాభం పోలీస్ స్టేషన్ లో విధి విధానాలుపై అవగాహన




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి అక్టోబర్ 27:భీమునిపట్నం నియోజకవర్గం పద్మనాభం మండల పోలీస్ స్టేటస్ లో...జడ్పీ హై స్కూల్ 10 వ తరగతి 40 మంది విద్యార్థుని, విద్యార్థులకు లా అండ్ లో విధి విధానాలు పై పలు సెక్షన్లపై అవగాహన కల్పించి సీఐ.సన్యాసి నాయుడు.....ఈ సందర్భంగా సీఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ...విద్యార్థులు బాగా చదివి ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించాలని,చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ప్రవర్తనతో ఎదగాలన్నారు. తప్పుడు మార్గంలో వెళితే వ్యక్తులకు పడే శిక్షలకు సంబంధించిన సెక్షన్లను విద్యార్థులకు వివరించారు....ఈ కార్యక్రమంలో ఎస్ ఐ. డి.రాము, సిబ్బంది నాయుడు, ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయడు ఎల్.అప్పారావు, ఏ. బాలమణి, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



వేటపాలెం, అక్టోబర్ 27, ప్రజాపాలన : అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించడంలో, ఏ మా త్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా సహించే ప్రసక్తే లేదని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అధికారులను హెచ్చరించారు. వేటపా లెం మండలం కొత్తపేటలో, 50 లక్షల రూపాయల వ్యయంతో, నూతనంగా నిర్మిస్తున్న సి.సి. రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వేటపాలెం మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జేసీఎస్ మండల ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ చుండూరు వాసు, కట్టా గంగయ్య, మారుబోయిన పాపారావు, చింతలపూడి తులసీరామ్, ఉప్పిరెట్ల శ్రీనివాసరావు, శర్మ, మారుబోయిన శ్రీనివాసరావు, పిండిబోయిన శీను, మారుబోయిన గోపి, ఉప్పిరెట్ల మాధవి, నెహ్రూ, హుదూద్ భాషా, జంగిలి రామారావు, దంతం హనుమంతు, సీతారామయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ అధ్యాపకులు నగేష్ బాబుకు పి.హెచ్.డి



చీరాల, అక్టోబర్ 27, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులు డి.నగేష్ బాబు పిహెచ్.డి డిగ్రీ పొందినట్లు, కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డి.నగేశ్ బాబు జె.యన్.టి.యు, అనంతపూర్ నుంచి, పిహెచ్.డి డిగ్రీ పొందినట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్ మొయిద వేణు గోపాలరావు తెలిపారు. డాక్టర్ బి.వెంకట రమణారెడ్డి, జె.యన్.టి.యు, అనంతపురం, ఆధ్వర్యంలో, పీచర్ ఎక్స్ట్రాక్షన్ ఫర్ పాచ్ బేస్డ్ ఇమేజ్ క్లాసిఫికేషన్ యూజింగ్ లంగ్ సిటి స్కాన్ అనే అంశంపై పరిశోధన చేసి, పి. హెచ్.డి డిగ్రీ పొందినట్లు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజి నీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి. హరిణి తెలిపారు. డాక్టర్ డి.నగేశ్ బాబు పి. హెచ్. డి డిగ్రీ పొందిన సందర్భంగా, వివిధ విభాగాధిపతులు, అ ధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## కాంగ్రెస్ నాయకులు సంబరాలు



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ టికెట్టు భూయ్యాని మనోహర్ రెడ్డి కి రావడంతో కార్యకర్తలు నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచాలు టపాకులు కాల్చి సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు. కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆనందోత్సవాల మధ్య మనోహర్ రెడ్డికి మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుపు కాంగ్రెస్ నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మచిలీపట్నం కలెక్టరేట్ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలి: జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



మచిలీపట్నం అక్టోబర్ 27 ప్రజాపాలన :రెండు శతాబ్దాలకు పైబడిన ఘనచరిత్ర గల మచిలీ పట్నం కలెక్టరేట్ సుందరీకరణ పనుల్లో భాగంగా ప్రాంగణమంతా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో కలెక్టరేట్ సుందరీకరణ పనులపై వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ, కలెక్టరేట్ కు వివిధ రకాల పనుల కోసం వచ్చే ప్రజలు సేద తీరడానికి నీడనిచ్చే చెట్లను అధికంగా పెంచాలని,అలాగే, కలెక్టరేట్ ప్రాంగణంలో అంతర్గత రహదారుల అభివృద్ధి లైటింగ్, లెవలింగ్ పనులు, ప్రహరీ గోడ నిర్మాణం, జంగిల్ క్లియరెన్స్, డ్రైన్ల నిర్మాణం, చక్కని పూల మొక్కలతో ప్లాంటేషన్, పార్కింగ్ సౌకర్యం తదితర సుందరీకరణ పనులపై మునిసిపల్, ఫైర్ డిపార్ట్మెంట్, పంచాయతీ రాజ్, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు అందరూ చక్కని సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారుఆర్ అండ్ బి అతిథి గృహం నుంచి కలెక్టరేట్ ప్రధాన ద్వారం వరకు పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయని, అగ్నిమాపక దళ సిబ్బంది సహకారంతో రోడ్లపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలన్నారు. ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బందికి తోడుగా నలుగురు మున్సిపల్ ఉద్యోగాలను వారికి కేటాయించి ఎప్పటికప్పుడు తొలగించిన కొమ్మలను వాహనంలో వెంటనే అక్కడి నుంచి వేరేచోటకి తరలించాలని జిల్లా ఫైర్ ఆఫీసర్ బి. నరసింహారావుకు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్యకు కలెక్టర్ ఆదేశించారు.కలెక్టరేట్ లోని వివిధ ప్రదేశాల్లో పల్లంగా ఉన్న భాగాలను గుర్తించి మెరక చేయాలని, మచిలీపట్నం పోర్టు వద్ద మట్టి లభిస్తుందని, నెలకు ఒకసారి కిరాయి చెల్లించేలా రెండు టిప్పర్లు అద్దెకు తీసుకొని, లెవెలింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ మరో అడుగున్నర ఎత్తు పెంచాలని, బీటలు బారిన బలహీనంగా ఉన్న గోడను కూలదోసి పటిష్టంగా ప్రహరీ గోడ నిర్మించాలన్నారు. శిధిలమవుతున్న ఆర్డీవో కార్యాలయ స్థానంలో నూతన భవనాన్ని నిర్మించుకోవాలని, మొదటి అంతస్తు ఏర్పాటు చేసుకొని మినీ కాన్ఫరెన్స్ హాల్ సైతం ఏర్పాటు చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిణి పెద్దిరోజాకు కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ ప్రధాన మార్గంలో, రోడ్లుకు ఇరువైపులా ద్విచక్ర వాహనాలు, కార్లు అస్తవ్యస్తంగా పార్కింగ్ ఉంటుందని, ట్రెజరీ కార్యాలయం వరకు పార్కింగ్ కోసం స్థలం కేటాయించాలన్నారు. వివిధ కార్యాలయాలు ఎక్కడ ఉన్నాయో తెలియజేసే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే డ్రైన్లు కూడా నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పూల మొక్కలతో కలెక్టరేట్ సుందరంగా తీర్చిదిద్దాలని, చక్కని ప్లాంటేషన్ నిర్వహించాలని, హార్టికల్చర్ శాఖ సహకారంతో నేల స్వభావం బట్టి, ఏ రకమైన మొక్కలను పెంచితే బాగుంటుందో తెలుసుకొని తూర్పుగోదావరి జిల్లా కడియపులంకకు వెళ్లి పూల మొక్కలను తీసుకురావాలని తెలిపారు. కలెక్టరేట్లో విధిగా నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు లైటింగ్, రాత్రి వేళ గస్తీ ఉండాలని,సెక్యూరిటీ ఏజెన్సీని ఏర్పాటు చేయబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విసి రాజ్యలక్ష్మి, మచిలీపట్నం ఆర్డీఓ ఎం.వాణి, కలెక్టరేట్ తాహిసిల్దార్ రాధిక, మచిలీపట్నం తహసిల్దార్ శ్రీ విద్య, పర్యాటక శాఖ జిల్లా మేనేజర్ రామ్ లక్ష్మణ్, ఆర్కియాలజీ కన్జర్వేషన్ అసిస్టెంట్ నాగేంద్ర కుమార్, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు బాబోయ్ కుక్కలు



నందిగామ అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్నటువం టి ప్రధాన సమస్యలలో కుక్కల బెడద కూడా ప్రధా న మైన సమస్యగానే చెప్పవచ్చు పట్టణంలో అర్ధరాత్రి అపరాత్రి మిట్టమధ్యాహ్నం పనులను నిమిత్తం వెళ్లే ప్రజలకు ఇవి చాలా ఇబ్బందిగా మారాయి కొన్ని స మయాలలో కాట్లు బారినపడి హాస్పిటల్ కి చేరిన సం దర్భాలు లేకపోలేదు ఎండాకాలం అయితే ఎండ తీవ్రతలు తట్టుకోలేక పిచ్చెక్కి పిచ్చి కుక్కలుగా మారి మ నుషులను కరుస్తూ ఉన్నటువంటి సందర్భాలు చాలా నే ఉన్నాయని చెప్పవచ్చు ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక ప్రకటనలో మునిసిపల్ అధికారులను డిమాండ్ చేశారు పట్టణంలో ప్రధానంగా నెహ్రూ నగర్,కాకాని న గర్, పాత బస్టాండ్ సెంటర్, డివిఆర్ కాలనీ, కొత్త బస్టాండ్ సెంటర్, ముక్కపాటి కాలనీ ఇలా పట్టణంలోని అన్ని వార్డులలో వీధి కుక్కల ఇబ్బంది ఎక్కువగా ఉం దన్నారురాత్రి వేళలలో వీధి కుక్కలుగుంపులు గా,స మూహాలుగా ఏర్పడి స్థానికుల వెంటపడి దాడులకు పాల్పడుతున్నాయన్నారుతక్షణమే మున్సిపల్ కమి షనర్ మరియు అధికారులు దీనిపై వెంటనే స్పందిం చి ప్రజాప్రయోజనార్థం కుక్కల బెడదపై తగిన నివా రణ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు

# చంద్రబాబు భద్రతపై అనుమానాలు



భీమవరం, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్, పశ్చిమగోదావరి జిల్లా తెదేపా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబుతో నేను కరపత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం భీమవరం పట్టణంలోని మెంటేవారితోట1వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్రమ కేసులతో జైలులో ఉన్న చంద్రబాబు భద్రతపై అనుమానాలు ఉన్నాయని ఆయనను అంతమొందిస్తామని జైలు అధికారులకు కొంతమంది అనుమానితులు లేఖ వ్రాయడంపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు ప్రాణానికి ఏమైనా హాని జరిగితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈకార్యక్రమంలో భీమవరం పట్టణ టిడిప ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ పంతం వెంకటసతీష్, పార్టీ నాయకులు మాదాసు కనకదుర్గ, గంధం రాధా, సయ్యద్ నసీమాబేగం, ఎద్దు ఏసుపాదం, మెంటే గోపి, మైలాభత్తుల ఐజాక్ బాబు, ఎండి నౌషాద్, పామర్తి వెంకటరామయ్య, గంటా త్రిమూర్తులు, కోళ్ల నాగబాబు, మద్దుల రాము, కోండ్రు శ్రీనివాస్, భూపతిరాజు బుజ్జిరాజు, పాల శ్రీరామ దాసు, లంకి చిన్ని, విజ్జురోతు రాఘవులు, త్రిమూర్తులు, పడమటి నరసింహమూర్తి, వేమవరపు శ్రీనివాస్, బొక్కా శ్రీనివాస్, కాపా అమర్ బాబు, యలమంచిలి శ్రీనివాస్, కంభంపాటి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అమృత్ కలశ్ యాత్రకు వై.ఎన్ విద్యార్థులు



నరసాపురం, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :న్యూఢిల్లీలో ఈనెల 31వ తేదీన జరగనున్న మేరీ మిట్టి– మేరా దేశ్ అమృత్ కలశ్ యాత్రకు స్థానిక వై.ఎన్ కళాశాలకు చెందిన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపికైనట్లు కళాశాల యాజమాన్యం శుక్రవారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ యువజన మరియు క్రీడల మంత్రిత్వశాఖ నేతృత్వంలోని నెహ్రూ యువజన కేంద్ర, ఏలూరు ఆధ్వర్యంలో వై.ఎన్ కళాశాలకు చెందిన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఢిల్లీలో జరగనున్న అమృత్ కలశ్ యాత్రకు ఎంపిక చేశారని వారు శుక్రవారం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్ళనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ యాత్రకు ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వై.ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బి. వెంకటరత్నం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. యాకోబు, ఇ. వంశీ, , ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్. ఎం మాణిక్యరావు, హిస్టరీ డిపార్ట్మెంట్ హెడ్, ఎస్. సోమశేఖర్ తదితరులు అభినందించారు.

# మెప్మా అర్బన్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు




నందిగామ అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని గాంధీ సెంటర్ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ను శాసనసభ్యులు మొండి తోక జగన్ మోహన్ రావు శుక్రవారంప్రారంభించారు .అనంతరం మార్కెట్లోని పలు స్టాళ్లను సందర్శించి, పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ చేయూ త, ఆసరా తో పాటు సున్నా వడ్డీ రుణాలతో లబ్ధి పొందిన పొదుపు సంఘాల మహిళలకు స్వయం ఉపాధి కోసం అర్బన్ మార్కెట్లు చక్కటి వేదిక అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాల కు అనుగుణంగా మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రో త్సహించటం మెప్మా లక్ష్యమని.పట్టణ స్వయం సహా యక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్ప త్తులను విక్రయించుకోవడానికి.. వాటిని మార్కెటింగ్ చేసుకోవడానికి ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. మహిళలు తమ ఇళ్లల్లో తయారుచేసిన పచ్చళ్ళు, ఆహార ఉత్పత్తులు, వస్త్రాలు, ఎంబ్రాయి డరీ వర్క్, హ్యాండీక్రాఫ్ట్, బుట్టలు, జ్యూట్ బ్యాగులు, గృహాలంకరణ వస్తువులు, ఫ్యాన్సీ, వన్ గ్రామ్ గోల్డ్ లాంటివి వీటిలో విక్రయించుకోవచ్చన్నారు. జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియో గం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎ దగాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని పొదుపు సంఘా ల మహిళలు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్ర మంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధు లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ జాబితాలో పేర్లు గల్లంతు చెయ్యడానికే చంద్రబాబు అక్రమ అరెస్ట్: వీరబాబు కోట




చందర్లపాడు అక్టోబర్ 27 ప్రజా పాలన ప్రతినిధిచంద్ర బాబు అక్రమ అరెస్ట్ ఓటర్ జాబితాలు తారు మారు చేయడం కోసమే నని,ఓటర్ జాబితాలో ఎవరికి వా రు తమ పేరు వున్నదో ? లేదో ? చూసుకోవాలని నందిగామ పోల్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్ కోట వీరబా బు.తెలియ చేసారుచందర్లపాడులో చంద్రబాబు అక్ర మ అరెస్ట్ కు నిరసనగా జరిగిన కార్యక్రమంలో వీరబా బు మాట్లాడుతూ వై సి పి పాలతో ప్రజలు విసిగి పోయారని, ఓటు అనే ఆయుధంతో ప్రజలు వై సి పి ని తిరస్కరించడానికి సిద్దంగా ఉన్నట్లు వివిధ సర్వే ల ద్వారా తెలుసుకున్న జగన్ ,చంద్రబాబుని అరెస్ట్ చే యించడం ద్వారా ఓటర్ జాబితాల్లో అక్రమాలకు దిగి ,అఖరిప్రయత్నం చేయడానికి సిద్దంగా వుందని ఆయ న తెలియ జేశారు.వై సీ పీ చేయడానికి సిద్ధపడుతు న్న దుచ్చ ర్యకు విరుగుడుగా ప్రతి కార్య కర్త ఓటర్ జాబితా పై అవగాహన కలిగి ఉండాలని,ఈ రోజు వ స్తున్న ముసాయిదా ఓటర్ జాబితాలో ప్రతి ఒక్కరూ తమ పేరు వున్నదో లేదో చూసుకోవాలని ఆయన కో రారు. డిసెంబర్ 9 వరకు ఓటర్ జాబితా పై అభ్యంత రాలు సేకరిస్తారు. కనుక ఈ సమయాన్ని సద్వినియో గం చేసుకోవాలని వారు కోరారు.

# కారంపూడిలో ఎంపీ లావు. శ్రీకృష్ణదేవరాయలు పర్యటన

### పలువురు వైసీపీ నాయకుల ఇళ్లకు వెళ్లి పలకరింపు



కారంపూడి...అక్టోబర్27...ప్రజాపాలన... ప్రతినిధి :నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకృష్ణదేవరాయలు కారంపూడిలో శుక్రవారం పర్యటించారు. ఇటీవల వైసీపీ నాయకులు పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్. అక్బర్ జానీ భాషా, మరో వైసీపీ యువనాయకుడు సయ్యద్. జిలాని ల ఇళ్లలో వివాహకార్యక్రమలు జరిగాయి. అప్పుడు పార్లమెంట్ సమావేశాలు ఉన్నందున హాజరు కాలేకపోవడంతో వినుకొండ నియోజకవర్గ పర్యటన నేపథ్యంలో కారంపూడి చేరుకొని ఇటీవల నూతన వధువువరులు సద్దాం హుస్సేన్, షాహీదా, యువనాయకుడు నూతన వరుడు సయ్యద్. జిలాని దంపతులను ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి నూతన వధువువరులను ఆశీర్వాదించారు. ముందుగా కారంపూడి చేరుకున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు వినుకొండ రోడ్డులోని గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేటసన్నేగండ్ల పరిధిలో ఎంపీటీసీ గాడిపత్రి పూర్ణయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్న సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, అక్టోబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :దసరా శరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా పట్టణంలోని మెంటేవారితోటలో కొలువైయున్న శ్రీ బాల త్రిపుర సుందరిదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు భక్తి భావంతో ఉన్నప్పుడే సమాజంలో శాంతి నెలకొంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, మద్దాల సత్యనారాయణ, సమతం తాతాజీ, లీల, తోట భోగయ్య, కోడె యుగంధర్, ఏ.ఎస్ రాజు, కొప్పర్తి సత్యనారాయణ, పెన్నాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార యాత్రపై మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ రావు ఫైర్



మచిలీపట్నం అక్టోబర్ 27 ప్రజాపాలన :మచిలీపట్టణం శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులతో పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నారాయణ రావు మాట్లాడుతూ వైసీపీ నిర్వహిస్తున్న సామజిక సాధికార దగా యాత్ర అన్నారు. .జగన్ నా ఎస్సీ, నా బీసీ, నా మైనార్టీలు అంటూ అందరికిద్రోహం చేస్తున్నాడు56 బీసీ కార్పొరేషన్ లు వేసాడు ఒక్క రూపాయీ నిధులిచ్చాడా, కనీసం కూర్చునేందుకు కుర్చీకూడా ఇవ్వ కుండా ద్రోహం చేస్తున్నాడు. రాష్ట్ర, దేశ చరిత్రలో మునెపెన్నడూ బీసీ లకు చేయని దగా జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నాడు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతిని ఒక హక్కుగా మన ప్రభుత్వం అందించాలి కానీ ఈ జగన్ ప్రభుత్వం ఒకే కులానికి రాష్ట్ర సంపద దోచి పెడుతున్నాడు సుబ్బారెడ్డి, అయోధ్య రామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, విజయసాయి రెడ్డి, సజ్జల రెడ్డి మిథున్రెడ్డి లకు రాష్ట్రాన్ని అప్పగించి సమంత రాజులూ లాగ రాష్ట్రాన్ని అప్పగించాడు. పెత్తందరీ పోకడలున్న వ్యక్తులు, శక్తులు అడుగడుగునా రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు జగన్ మాత్రం పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం జరగబోతోంది అసత్య ప్రచారం చేస్తున్నాడు వైసీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర ను బీసీ ఎస్సి ఎస్టీ మైనారిటీ లంతా ఏకమై ప్రతిఘటించాలి, ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కొనకళ్ల నారాయణ రావు పిలుపునిచ్చారు

## విక్రమ్ "తంగలాన్" రిలీజ్ డేట్ పై నేడు క్లారిటీ!




కోలీవుడ్ స్టార్ నటుడు విక్రమ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ పా రంజిత్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న యాక్షన్ డ్రామా తంగలాన్. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ఇప్పటికే ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా రిలీజ్ కోసం ఆడియెన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ డేట్ పై మేకర్స్ నేడు అధికారిక ప్రకటన చేయడం జరిగింది. నేడు సాయంత్రం 5:00 గంటలకి రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. ఇదే విషయాన్ని వెల్లడించడానికి సరికొత్త పోస్టర్ ను విడుదల చేసారు. ఈ చిత్రం కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా రూపొందించబడింది. మాళవిక మోహనన్ ఇందులో కథానాయిక గా నటిస్తుంది. నీలం ప్రొడక్షన్స్, స్టూడియో గ్రీన్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో పార్వతి తిరువోతు, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ ఈ సినిమాకి సంగీతం అందిస్తున్నారు.

## మహేష్ తో జాగ్రత్తగా ఉండాల్సిందే..



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో గుంటూరు కారం మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న ఈ సినిమాని సంక్రాంతికి రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. ఈ కారణంగా షూటింగ్ వేగంగా ఫినిష్ చేసే పనిలో చిత్ర యూనిట్ ఉంది. బ్యాక్ టూ బ్యాక్ షెడ్యూల్స్ చేస్తూ షూటింగ్ ఫినిష్ చేయడానికి రెడీ అయ్యారు. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్ గా మనోజ్ పరమహంస వర్క్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుంటూరు కారం సినిమాకి సంబంధించిన ఇంటరెస్టింగ్ విషయాలని ఆయన షేర్ చేసుకున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబుకి 24 క్రాఫ్ట్స్ మీద పూర్తిగా అవగాహన ఉందని మనోజ్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. అలాగే సినిమాటోగ్రఫీ మీద మహేష్ కి చాలా నాలేడ్జ్ ఉందని లైటింగ్ నుంచి ఫ్రేమ్స్ వరకు ప్రతి ఒక్కటి అతనికి తెలుసని అన్నారు. చిన్న లైటింగ్ తేడా వచ్చిన కూడా మహేష్ బాబు కనిపెట్టేస్తాడని, ఆ విషయంలో చాలా పెర్ఫెక్ట్ గా ఉంటారని మనోజ్ చెప్పడం విశేషం. మిగిలిన హీరోలు సినిమాటోగ్రఫీ అంతగా పట్టించుకోరు. కాని మహేష్ బాబు మాత్రం చాలా అబ్జర్వేషన్ తో ఉంటారు. షూటింగ్ సెట్ లో అతను చాలా విషయాలు చెబుతారు. ఏ సీన్, సిచువేషన్ కి ఎలాంటి షాట్ బాగుంటుంది అనేది కూడా మహేష్ కి భాగా తెలుసు. అలా ఎందుకు పెట్టాలి అనేది కూడా చాలా క్లారిటీతో చెబుతారు. నాకు అతనితో వర్క్ చేయడం చాలా చాలెజింగ్, అతని ఆలోచనల కంటే బెటర్ అవుట్ పుట్ ఇవ్వడం కోసం నేను ట్రై చేస్తూ ఉంటా అంటూ మనోజ్ పరమహంస చెప్పుకొచ్చారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజంగా విజువలైజేషన్ పరంగా కూడా అంత పెర్ఫెక్ట్ గా ఉంటారు కాబట్టి స్క్రీన్ పై మహేష్ బాబు అద్భుతంగా కనిపిస్తాడనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఎంత అవగాహన ఉన్నవారిన ఒక్కసారి పొరపాట్లు చేస్తారని కొంతమంది నెటిజన్లు నెగిటివ్ గా కూడా కామెంట్స్ చేస్తుండటం విశేషం.

## నయన్ తర్వాత మళ్లీ త్రిషకే అంత పెద్ద ప్యాకేజీ?



దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయికగా నయనతార పేరు వినిపిస్తోంది. అయితే ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయిలో పారితోషికం అందుకుంటున్న మరో దక్షిణాది నాయిక ఉందనేది మీకు తెలుసా? ఈ ప్రశ్నకు సమాధానం ఇప్పుడు స్పష్టంగా ఉంది. నయనతార 'జవాన్' లాంటి పాన్ ఇండియా హిట్ చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. అయితే ఈ విజయంతో సంబంధం లేకుండానే ఒక్కో సినిమాకి సుమారు 10కోట్ల రేంజులో పారితోషికం అందుకుంటున్న కథానాయికగా వెలిగిపోతోంది. ఇప్పుడు కమల్ హాసన్ కథానాయకుడిగా మణిరత్నం తెరకెక్కించనున్న భారీ చిత్రంలో నటించేందుకు నయనతారకు 12 కోట్లు ఆఫర్ చేసారని సమాచారం. నిజానికి ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటించాల్సి ఉన్నా కానీ, ఇప్పుడు మేకర్స్ చూపు నయన్ పై పడిందట. ఆసక్తికరంగా ఈ చిత్రంలో నయనతార నటించినా లేదా త్రిష నటించినా కానీ 12 కోట్ల పారితోషికాన్ని ఫిక్స్ డ్ గా ఉంచారని సమాచారం. ఒకవేళ నయన్ నటించకపోయినా త్రిషకు 12 కోట్లు అందజేస్తారు. నిజంగా ఇది సర్ ప్రైజ్ థింగ్. నయనతారకు ధీటుగా సత్తా ఉన్న కథానాయికగా త్రిషకు గుర్తింపు ఉంది. సౌత్ లో అద్భుతమైన అభినయంతో హృదయాల్ని కొల్లగొట్టిన నటిగా త్రిషకు యూత్ లో భారీ ఫాలోయింగ్ ఉంది. కానీ ఇప్పుడు జవాన్ తర్వాత నయనతారకు పాన్ ఇండియాలో క్రేజ్ పెరిగింది. ఆ రకంగా చూస్తే నయన్ కి 12 కోట్లు అంతకుమించి పారితోషికం ఇచ్చినా అది చెల్లుబాటు అవుతుంది. అయితే త్రిష ఇప్పటివరకూ దక్షిణాదిన సూపర్ స్టార్. కానీ ఉత్తరాది ఆడియెన్ లో అంతగా పరిచయం లేదు. అప్పట్లో హిందీ చిత్రాల్లో ప్రయత్నించినా కానీ తన ప్లాన్ ఫలించలేదు. కారణం ఏదైనా కానీ ఇప్పుడు నయనతారను కెహెచ్ 234 లో నటింపజేసేందుకు మణిరత్నం యోచిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. KH 234 త్వరలో ప్రారంభం కానుంది. కమల్ హాసన్ తో అవకాశం దక్కించుకుంటే నయన్ కి ఇదే తొలి ఆఫర్ అవుతుంది. ఆసక్తికరంగా నయనతార తర్వాత అంత పెద్ద మొత్తంలో పారితోషికం అందుకునే అవకాశం దక్కించుకున్న నటిగా ఇప్పుడు త్రిష పేరు కూడా ట్రెండింగ్ లోకి వచ్చింది. నయనతార ఇమేజ్ తో పోల్చి చూస్తే, త్రిష రేంజ్ ఏమాత్రం తక్కువ కాదు. టాలీవుడ్ కోలీవుడ్ లో అగ్ర కథానాయికగా ఏలిన మేటి నటి. అందుకే ఇప్పుడు త్రిష గురించి మరోసారి ఆసక్తికర చర్చ సాగుతోంది.

## ఈవారం ఓటీటీ సరుకు.. ఫుల్ ఎంటర్టైన్మెంట్




ఓటీటీ ఛానల్స్ వచ్చిన తర్వాత థియేటర్స్ లో సినిమాలు చూసే వారి సంఖ్య చాలా వరకు తగ్గింది. సూపర్ హిట్ టాక్ వస్తేనే థియేటర్స్ కి వెళ్లి సినిమా చూస్తున్నారు. లేదంటే ఓటీటీలో రిలీజ్ అయిన తర్వాత ఆ మూవీస్ ని ఇంట్లో కూర్చొని ఫ్యామిలీతో కలిసి చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఇంట్లో ఓటీటీ ఛానల్స్ లో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్ ల కారణంగా టీవీ సీరియల్స్ కి కూడా వ్యూయర్ షిప్ తగ్గిపోయింది. ప్రతి వారం ఓటీటీ ఛానల్స్ లో కొత్త సినిమాలు, అలాగే వెబ్ సిరీస్ లు డిఫరెంట్ లాంగ్వేజ్ ల నుంచి రిలీజ్ అవుతున్నాయి. ఈ మధ్య కాలంలో పాన్ ఇండియా బ్రాండ్ వేసి అన్ని సినిమాలు నాలుగు, ఐదు భాషలలో డబ్బింగ్ చేసి ఓటీటీలలో వదులుతున్నారు. అలాగే వెబ్ సిరీస్ లు కూడా మల్టీ లింగ్వల్ గానే వస్తున్నాయి. డిజిటల్ స్ట్రీమింగ్ కంపెనీలో ఆడియన్స్ కోసం ఈ పద్ధతి ఫాలో అవుతున్నాయి. అందుకే ఇతర భాషలలో తెరకెక్కిన సినిమాలు, వెబ్ సిరీస్ లు తెలుగులో వస్తున్నాయి. ఈ వారం ఓటీటీలో రిలీజ్ అయ్యే సినిమాలు, వెబ్ సిరీస్ ల సంగతి చూసుకుంటే కార్తీక్ రత్నం హీరోగా, రవితేజ నిర్మించిన చాంగురే బంగారు రాజా మూవీ ఈటీవీ విన్ లో అక్టోబర్ 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతోంది. నయనతార, జయం రవి కాంబోలో తెరకెక్కిన ఇరైవన్ నెట్ ఫ్లిక్స్ లో ఇప్పటికే అందుబాటులోకి వచ్చింది. లారెన్స్, కంగనా కాంబోలో తెరకెక్కిన చంద్రముఖి 2 కూడా నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ అయ్యింది. హాలీవుడ్ మూవీ పెయిన్ హజ్లర్స్ 27 నుంచి సందడి చేయనుంది. అమెజాన్ ప్రైమ్ లో ఆస్పిరెంట్స్ హిందీ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ లోకి వచ్చింది. అలాగే హాలీవుడ్ నుంచి ట్రాన్స్ ఫార్మర్స్ కూడా రిలీజ్ అయ్యింది. కాన్ సీక్రేషన్ అనే హాలీవుడ్ మూవీ 27న రిలీజ్ కాబోతోంది. ఆహాలో ఇప్పటికే క్రిష్ణగాడు అంటే ఒక రేంజ్ అనే చిన్న సినిమా రిలీజ్ అయ్యింది. అలాగే కేస్ 30, సురాపానం అనే రెండు సినిమాలు నేటి నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. దూరంగా అనే వెబ్ సిరీస్ జీ5లో అక్టోబర్ 24 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. డిస్నీ హాట్ స్టార్ లో నిత్యా మీనన్ మలయాళీ వెబ్ సిరీస్ మాస్టర్ పీస్ రిలీజ్ అయ్యింది. తెలుగులో కూడా ఇది అందుబాటులో ఉంది.

## గాయనితో భర్త విడాకులు కోరుకోవడం లేదా?



ప్రియాంక చోప్రా బంధువు, ప్రముఖ గాయకుడు జో జోనాస్ అతడి భార్య సోఫీ టర్నర్ తో బ్రేకప్ గురించి తెలిసిందే. అయితే ఇరువురు తమ పిల్లల సంరక్షణకు సంబంధించి ఒక ఒప్పందానికి వచ్చిన కొద్ది రోజులకే, వారి విడాకుల ప్రక్రియలో అనూహ్య పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. జో జోనాస్ కొంత ఆలస్యంగా అయినా సోఫీ టర్నర్‌తో విడాకుల కేసును తిరస్కరించారని కూడా కథనాలొస్తున్నాయి. మయామిలో జో జోనాస్ విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. అయితే తన విడాకుల కేసును కొట్టివేయాలని జో నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది అంటూ హాలీవుడ్ మీడియా తాజాగా కథనాలు వెలువరించింది. కోర్టు వ్యవస్థలో కాకుండా భార్యతో సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకునే విధానాన్ని జో ఎంచుకున్నాడని తెలుస్తోంది. ఇటీవలి పరిణామాలు కేవలం పిల్లల కస్టడీ ఏర్పాట్లను పరిష్కరించడం కంటే నాలుగు రోజుల మధ్యవర్తిత్వ వ్యవధి కావాలని కోరుకున్నట్టు తెలిసింది. విడాకులతో సంబంధం ఉన్న పార్టీలు 'వివిధ ఒప్పందాల'కు అంగీకరించే దశకు చేరుకున్నాయని, చేతిలో ఉన్న అన్ని విషయాల కోసం ఒక సామరస్యపూర్వక పరిష్కారాన్ని కొనసాగించాలని భావిస్తున్నట్లు కోర్టు పత్రాల్లో పేజీ 6లో పొందుపర్చిన విషయాలు వెల్లడిస్తున్నాయి. పిల్లల కస్టడీ ఒప్పందాన్ని బహిరంగపరచిన మరుసటి రోజు 'పేజ్ సిక్స్'కు అందించిన సంయుక్త ప్రకటనలో సోఫీ టర్నర్ - జోనాస్ తమ పిల్లలను సహ-తల్లిదండ్రులుగా కొనసాగడంలో తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. విజయవంతమైన మధ్యవర్తిత్వం తర్వాత, పిల్లల కోసం ఇరువురూ సమానంగా సమయాన్ని వెచ్చించేందుకు అంగీకరించినట్టు తెలిసింది. రెండు చోట్లా తమ ఇండ్లలో గొప్ప సహ-తల్లిదండ్రులుగా ఉండటానికి ఎదురుచూస్తున్నాము.. అని పేర్కొన్నట్టు తెలుస్తోంది. జో జోనాస్ ఇన్‌స్టాగ్రామ్‌లో దీనికి సంబంధించిన సత్ సందేశాన్ని కూడా ఇచ్చారు. నేను సరైన స్థలంలో ఉన్నాను.. సరైన సమయంలో.. సరైన పని చేస్తున్నాను! అని జో జోనాస్ ఇన్‌స్టాలో రాసాడు. నాలుగు సంవత్సరాల కాపురంలో ఈ జంటకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మూడేళ్ల విల్లా, 1 సంవత్సరం కిడ్ డెల్ఫిన్ ఈ దంపతులకు ఉన్నారు. జో జోనాస్ గత నెలలో మయామిలో విడాకుల కోసం దాఖలు చేశారు. సోఫీ టర్నర్ మీడియా ద్వారా దాని గురించి తెలుసుకున్నందుకు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. అయితే విడిపోవాలనుకున్న భర్తపై సోఫీ కోర్టుకెక్కింది. వారి కుమార్తెల కోసం "వెంటనే కాపురానికి తిరిగి రావాలని" దావా వేయడం ద్వారా ప్రతిస్పందించింది. కోర్టులో తాను కూడా విడాకుల పిటిషన్ వేసింది. అయితే ఇటీవలి పరిణామాలను బట్టి ఈ పిటిషన్ స్థితి అనిశ్చితంగా ఉంది.

## ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన "పెదకాపు 1".!




టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల వెంకీ మామ తో చేసిన మాస్ హిట్ చిత్రం "నారప్ప" తర్వాత తాను చేసిన మరో ఇంట్రెస్టింగ్ అండ్ స్ట్రైట్ చిత్రం "పెదకాపు". కొత్త హీరో విరాట్ కర్ణ ని టాలీవుడ్ కి పరిచయం చేస్తూ చేసిన ఈ చిత్రం కంటెంట్ పర్వాలేదు అనిపించినప్పటికీ సినిమా మాత్రం అనుకున్న రేంజ్ సక్సెస్ కాలేదు. దీనితో పరాభవంగానే మిగిలిపోయిన ఈ చిత్రం బాక్సాఫీస్ పరంగా విఫలం మూవీ లవర్స్ లో అయితే సఫలం అయ్యింది. మరి ఈ చిత్రం అయితే ఇప్పుడు ఫైనల్ గా ఓటిటి లో వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు అమెజాన్ ప్రైమ్ వీడియో వారు సొంతం చేసుకోగా అందులో ఈ చిత్రం ఈరోజు నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి అప్పుడు మిస్ అయ్యి ఓటిటిలో చూద్దాం అనుకునేవారు ఇప్పుడు ప్రైమ్ వీడియోలో చూడవచ్చు. ఇక ఈ చిత్రానికి మిక్కి జె మేయర్ సంగీతం అందించగా ద్వారకా క్రియేషన్స్ వారు నిర్మాణం వహించారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.